# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 224, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) ఆదివారం - 27 - అక్టోబర్ - 2024


## చెక్‌పోస్టుపై ఉగ్రవాదుల దాడి.. నలుగురు భద్రతా సిబ్బంది మృతి



చెక్‌పోస్టుపై ఉగ్రవాదులు) దాడి చేయడంతో నలుగురు పాక్ భద్రతా సిబ్బంది మృతి చెందారు.

చెక్‌పోస్టుపై ఉగ్రవాదులు) దాడి చేయడంతో నలుగురు పాక్ భద్రతా సిబ్బంది మృతి చెందారు. ఈ ఘటన పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంక్వా చెక్‌పోస్టు వద్ద చోటు చేసుకుంది.ప్రావిన్స్‌లో తమ చెక్‌పోస్టుపై ఉగ్రవాదులు గురువారం దాడి చేయడంతో కనీసం నలుగురు మిగతా 2లో

## ప్రోత్సాహకం భారీగా తగ్గినా... 63 శాతం పెరిగిన సత్య నాదెళ్ల వేతనం!

79.1 మిలియన్ డాలర్లు అందుకోనున్న సత్య నాదెళ్ల

31 శాతం పెరిగిన మైక్రోసాఫ్ట్ షేర్లు

ప్రోత్సాహకంలో 5.5 మిలియన్ డాలర్ల కోత




జూన్ 30తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి గాను మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల 79.1 మిలియన్ డాలర్ల వేతనం అందుకోనున్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో అందుకున్న 48.5 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఇది 63 శాతం ఎక్కువ. ఈ విషయాన్ని కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది.జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో మిగతా 2లో

## ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ - 48 గంటల్లోపు నగదు జమ



- దీపావళి పండుగ నుండి ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది.
- ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ ప్రారంభమవుతాయని చెప్పారు.
- శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి గ్యాస్‌ను బుక్ చేసుకోవచ్చన్నారు

అమరావతి : దీపావళి పండుగ నుండి ఆంధ్రప్రదేశ్‌లో ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పథకానికి సంబంధించిన వివరాలను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరించారు. మిగతా 2లో

## వైఎస్సార్ అభిమానులకు షర్మిల మూడు పేజీల బహిరంగ లేఖ

జగన్ ఏదైనా నమ్మించ గలడు..

ఏపీ మాజీ సీఎం జగన్‌పై వైఎస్ షర్మిల మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు వైఎస్సార్ అభిమానులకు 3 పేజీల బహిరంగ లేఖ రాశారు.

వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు."ఈరోజు పొద్దున సాక్షి పేపర్ చూశాను.

సాక్షి మీడియా జగన్ మోహన్ రెడ్డి చేతిలో ఉంది.



అమరావతి: ఏపీ మాజీ సీఎం జగన్‌పై వైఎస్ షర్మిల మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు వైఎస్సార్ అభిమానులకు 3 పేజీల బహిరంగ లేఖ రాశారు. వైఎస్ అభిమానులకు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నంలో భాగంగానే ఈ లేఖ రాసినట్లు పేర్కొన్నారు."ఈరోజు పొద్దున సాక్షి పేపర్ చూశాను. సాక్షి మీడియా జగన్ మోహన్ రెడ్డి చేతిలో ఉంది. కాబట్టి ఏదైనా నమ్మించగలరు. అయినా వైఎస్సార్ అభిమానులకు అసలు వాస్తవాలు తెలియజేసే ప్రయత్నం నాది. అమ్మ వైఎస్ విజయమ్మ, నాన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఒక పుస్తకం రాశారు. అందులో నాన్న గురించి ప్రత్యేకంగా ఒక మాట రాశారు. 'రాజశేఖర్ రెడ్డి గారికి లోకం అంతా ఒకెత్తయితే.. తన బిడ్డ షర్మిల ఒకెత్తు అని రాశారు. నాన్నకు నేనంటే ప్రాణం. నాన్న నన్ను ఎప్పుడూ ఆడపిల్ల కదా అని చిన్న చేసో, మిగతా 2లో

## నీది గాని ఆస్తి కోసం ఎవరితో చేతులు కలిపావు తల్లీ నువ్వు?



జగన్-షర్మిల ఆస్తి వివాదంపై రాచమల్లు స్పందన

షర్మిల... చంద్రబాబు, రేవంత్, సునీతలతో చేయి కలిపిందని ఆరోపణ

జగన్ ను మళ్లీ జైలుకు పంపాలనుకుంటున్నారా? అంటూ ఆగ్రహం

జగన్-షర్మిల ఆస్తుల వివాదంపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పందించారు. మిగతా 2లో

## దాచేపల్లిలో డయేరియా పరిస్థితిపై మంత్రి నారాయణ సమీక్ష



పల్నాడు జిల్లా దాచేపల్లిలో డయేరియా పరిస్థితిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ శుక్రవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రస్తుతం దాచేపల్లిలో డయేరియా అదుపులోనే ఉందని మంత్రికి కలెక్టర్ చెప్పారు.

కొత్తగా ఎలాంటి కేసులు నమోదు కాలేదని వెల్లడించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యాధికారులు తెలిపారు.

స్థానికంగా ఉన్న బోర్లను మూసివేసి నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నారు.

అమరావతి, : పల్నాడు జిల్లా దాచేపల్లిలో డయేరియా పరిస్థితిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ శుక్రవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించారు. పల్నాడు జిల్లా కలెక్టర్‌తో పాటు మిగతా 2లో

## అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదు



- హైడ్రా కూల్చివేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదని స్పష్టీకరణ
- హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా నిలపడమే లక్ష్యమని వ్యాఖ్య
- యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ చేస్తున్నట్లు వెల్లడి

హైడ్రా కూల్చివేతలకు సంబంధించి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదని స్పష్టం చేశారు. హైడ్రా కూల్చివేతలపై బీఆర్ఎస్, బీజేపీ సహా విపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. మిగతా 2లో

## ఆదాయం తగ్గింది.. మార్చి దాకా అడగొద్దు

**ఆర్థిక అంశాల పరిశీలన ఏదైనా ఆ తరువాతే..**



- ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీకి స్పష్టం చేసిన సీఎం రేవంత్‌రెడ్డి
- కొన్నాళ్లుగా వివిధ శాఖల ఆదాయం తగ్గింది
- ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది
- ఆదాయం పెంచుకునేందుకు సహకరించండి
- ఆర్థికేతర సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపుతాం..
- డీఏలు ఇచ్చే అంశంపై ఆలోచన చేస్తాం
- 317 జీవో సమస్యలను పరిష్కరిస్తామని హామీ
- ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి భట్టి సారథ్యంలో మంత్రుల కమిటీ ఏర్పాటు

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని.. వచ్చే మార్చి 31 వరకు ఎలాంటి ఆర్థికపరమైన ఒత్తిడులు చేయవద్దని ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆర్థికేతర అంశాలను తక్షణమే పరిష్కరించేందుకు సర్కారు సిద్ధంగా ఉందని.. దీనికి సంబంధించి మంత్రులతో కమిటీ వేస్తున్నామని తెలిపారు.

## మూసీ పక్కన టెంపుల్స్ కూల్చే దమ్ముందా?

- వచ్చే నెలలో చర్లపల్లి రైల్వేస్టేషన్ ప్రారంభం: కిషన్‌రెడ్డి
- మూసీ పక్కన ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ము ఉందా రేవంత్ ఉందా? అని ప్రశ్నించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. పైసా, పైసా కూడబెట్టుకుని కట్టుకున్న పేదల గూడును కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.
- మహిళలకు, రైతులకు హామీలు ఇచ్చి మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారని తీవ్ర విమర్శలు చేశారు.



- తెలంగాణ బీజేపీ నేతలు ఇందిరా పార్క్ వద్ద మూసీ పరివాహక ప్రాంత బాధితులకు మద్దతుగా 'చేయి చేసిన కీడు-మూసీ బాధితులకు బీజేపీ తోడు పేరుతో ధర్నా కార్యక్రమం చేపట్టారు.

హైదరాబాద్: మూసీ పక్కన ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ము ఉందా రేవంత్ ఉందా? అని ప్రశ్నించారు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి. పైసా, పైసా కూడబెట్టుకుని కట్టుకున్న పేదల గూడును కూల్చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే.. మహిళలకు, రైతులకు హామీలు ఇచ్చి మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారని తీవ్ర విమర్శలు చేశారు.తెలంగాణ బీజేపీ నేతలు ఇందిరా పార్క్ వద్ద మూసీ పరివాహక ప్రాంత బాధితులకు మద్దతుగా 'చేయి చేసిన మిగతా 2లో

## జమ్మూ కాశ్మీర్ లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో కేంద్రం విఫలం అయింది



- గురువారం సాయంత్రం.. జమ్మూ కాశ్మీర్ లోని గుల్‌మార్గ్‌లో సైనిక వాహనం ఉగ్రవాదులు దాడి చేయగా.. మొత్తం ఐదుగురు జవాన్లు మృతి చెందిన విషయం తెలిసిందే.
- ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, పార్లమెంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ట్విట్టర్ స్పందించారు.

గురువారం సాయంత్రం.. జమ్మూ కాశ్మీర్ లోని గుల్‌మార్గ్‌లో సైనిక వాహనం ఉగ్రవాదులు దాడి చేయగా..మొత్తం ఐదుగురు జవాన్లు మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, పార్లమెంట్ ప్రతిపక్ష నేత మిగతా 2లో

## మోదీ, జిన్‌పింగ్ భేటీ సఫలం.. భారత బోర్డర్‌లో కీలక పరిణామం

జర్మనీ వీసాలు 20వేలు నుంచి 90 వేలకు పెంపు.. ప్రధాని మోదీ వెల్లడి

భారత్, చైనా సరిహద్దుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తూర్పు లడఖ్ ప్రాంతం నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళు_న్నట్టు భారత రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు.

తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కి వెళు_న్నట్టు పేర్కొన్నారు. అయితే, ఇటీవల బ్రిక్స్ సమావేశాల సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన కీలక ఒప్పందాల్లో భాగంగానే బలగాలు వెనక్కి వెళు_న్నట్టు స్పష్టం చేసింది.



ఢిల్లీ: భారత్, చైనా సరిహద్దుల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. తూర్పు లడఖ్ ప్రాంతం నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళ్తున్నట్టు భారత రక్షణ శాఖ అధికారులు వెల్లడించారు. తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కి వెళ్తున్నట్టు పేర్కొన్నారు. అయితే, ఇటీవల బ్రిక్స్ సమావేశాల సందర్భంగా ఇరు దేశాల మధ్య జరిగిన కీలక ఒప్పందాల్లో భాగంగానే బలగాలు వెనక్కి వెళ్తున్నట్టు స్పష్టం చేసింది.రష్యాలో జరిగిన బ్రిక్స్ సమావేశాల సందర్భంగా భారత్, చైనా మధ్య కీలక ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా భారత్, చైనా మధ్య మిగతా 2లో

# ఆదాయం తగ్గింది.. మార్చి దాకా అడగొద్దు

కోసం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ)ఆందోళన బాట పడతామని హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జేఏసీ ప్రతినిధులతో సీఎం రేవంత్ గురువారం సమావేశమయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు జరిగిన ఈ చర్చల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు. సమావేశానికి జేఏసీ నుంచి హాజరైన 36 మందికి మాట్లాడే అవకాశం కల్పించారు. వారు చెప్పిన అంశాలు, సమస్యలను విన్నారు. అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులను ఉద్దేశించి సీఎం రేవంత్ 15 నిమిషాల పాటు మాట్లాడారు. సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు.

### డీఏలపై ఆలోచన చేస్తాం..

ప్రభుత్వం ఇవ్వాల్సిన 5 డీఏలను తక్షణమే విడుదల చేయాలని సమావేశంలో ఉద్యోగ, ఉపాధ్యాయ జేఏసీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. కనీసం మూడు డీఏలను వెంటనే ఇవ్వాలని.. 26న జరిగే మంత్రివర్గ సమావేశంలో డీఏలపై ప్రకటన చేయాలని కోరారు. దీనిపై సీఎం రేవంత్ స్పందిస్తూ.. సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని, ఏమాత్రం వీలైనా ఎంతో కొంత న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. పెండింగ్ బిల్లులు, నగదు రహిత ఆరోగ్య కార్డుల జారీ అంశాన్ని సీరియస్‌గా పరిశీలిస్తున్నామని తెలిపారు. డీఏల విషయంలో ప్రభుత్వానికి ఒకట్రెండు రోజులు సమయం ఇవ్వాలని కోరారు.

### 317 జీవో సమస్యలను పరిష్కరిస్తాం..

స్థానిక జిల్లాలకు ఉద్యోగుల బదిలీ కోసం తీసుకొచ్చిన 317 జీవోతో ఏర్పడ్డ సమస్యలను పరిష్కరిస్తామని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీఎం రేవంత్ భరోసా ఇచ్చారు. ఈ అంశంపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం ఇచ్చిన సీల్డ్ కవర్ నివేదికను శుక్రవారం ఉద్యోగ ప్రతినిధుల ముందే తెరుస్తామని చెప్పారు. అందులోని అంశాలను పరిశీలించి, తగిన సలహాలు ఇస్తే.. సమస్యలన్నీ పరిష్కారం అయ్యే దిశగా కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటామన్నారు.

### భట్టి నేతృత్వంలో మంత్రుల కమిటీ..

ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో.. మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబులతో కమిటీ వేస్తున్నట్టు సీఎం రేవంత్ వెల్లడించారు. దీపావళి పండుగ తర్వాత ఈ కమిటీ సంఘాల నేతలతో సంప్రదింపులు జరుపుతుందని.. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వానికి సూచనలు చేస్తుందని తెలిపారు. సమావేశంలో జేఏసీ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఏలూరి శ్రీనివాసరావు, అదనపు కార్యదర్శి జనరల్ పింగిలి శ్రీపాల్‌రెడ్డి, కో%-%చైర్మన్ చావా రవితోపాటు పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### సీఎంకు సమస్యలు వివరించాం

ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రతినిధులంతా సీఎంతో నేరుగా మాట్లాడారు. అన్ని సమస్యలను ఆయన ముందు పెట్టారు. తొలి సమావేశం సుహృద్భావ వాతావరణంలోనే జరిగింది. సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం సహకరిస్తుందని భావిస్తున్నాం.

### కనీసం రెండు డీఏలైనా ఇవ్వాలి

తక్షణమే రెండు డీఏలైనా ఇస్తే ఉద్యోగులకు ప్రభుత్వంపై నమ్మకం కుదురుతుంది. ప్రతీ దానికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితితో ముడిపెట్టడం సరికాదు. ప్రభుత్వంతో కలసి ప్రజలకు సేవ చేసేందుకు ఉద్యోగులు అన్నివేళలా కృషి చేస్తారు.

### కొంత సానుకూలం

సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. ప్రభుత్వం మార్చి 31 వరకూ సమయం కావాలని కోరింది. ఇది న్యాయమైన కోరికే. అయితే, పెండింగ్‌లో ఉన్న 5 డీఏల విషయంలో కనీసం రెండు ఇవ్వడానికి కేబినెట్ నిర్ణయం తీసుకుంటుందని భావిస్తున్నాం.

### సీపీఎస్ వెంటనే రద్దు చేయాలి

ప్రభుత్వంపై నయాపైసా భారం పడని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్)ను వెంటనే రద్దు చేయాలి. సీపీఎస్‌తో రెండు దశాబ్దాలుగా సామాజిక భద్రత లోపిస్తోంది. భవిష్యత్తులోనూ ఇది అధిక భారంగా మారుతుంది. కాంగ్రెస్ పాలనలో ఉన్నప్పుడు రాజస్థాన్, ఛత్తీస్‌గడ్, జార?ండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలు ఈ విధానాన్ని రద్దు చేశాయి. రాష్ట్రంలోనూ సీపీఎస్‌ను రద్దు చేస్తే ఎల్బీ స్టేడియంలో రెండు లక్షల కుటుంబాలతో ధన్యవాదాలు తెలుపుతాం.

## చెక్‌పోస్టుపై ఉగ్రవాదుల దాడి.. నలుగురు భద్రతా సిబ్బంది మృతి

భద్రతా సిబ్బంది మరణించగా, 20 మందికి పైగా గాయపడ్డారని పోలీసులు తెలిపారు. ఈ కాల్పుల్లో గాయపడిన వారిని స్థానిక ఆసుపత్రికి తరలించిన అధికారులు వారికి చికిత్సను అందిస్తున్నారు. దాడి జరిగిన వెంటనే ఇతర దళాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయని, దుండగులను అరెస్టు చేసేందుకు దళాలు భారీ శోధన ఆపరేషన్‌ను ప్రారంభించాయని అధికారి తెలిపారు. దాడికి పాల్పడిన వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయాడు. కాగా పాకిస్తాన్ లో నిత్యం ఇలాంటి దాడులు సర్వసాధారణం అయ్యాయి.

## దాచేపల్లిలో డయేరియా పరిస్థితిపై మంత్రి నారాయణ సమీక్ష



ఇతర అధికారులతో మంత్రి మాట్లాడారు. ప్రస్తుతం దాచేపల్లిలో డయేరియా అదుపులోనే ఉందని మంత్రికి కలెక్టర్ చెప్పారు. కొత్తగా ఎలాంటి కేసులు నమోదు కాలేదని వెల్లడించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యాధికారులు తెలిపారు. మరోవైపు స్థానికంగా ఉన్న బోర్లను మూసివేసి నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తున్నారు.కాగా.. దాచేపల్లిలో నగర పంచాయతీలోని అంజనాపురం కాలనీలో డయేరియా ప్రభావం ఎక్కువగా ఉండటంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. వ్యాధి తీవ్రతో ఇప్పటికే ఇద్దరు మృతువాత పడగా, 16 మంది వాంతులు, విరేచనాలతో బాధపడుతున్న పరిస్థితి. అయితే కలుషిత మంచి నీరు తాగడం వల్లే అతిసారం ప్రబలిందని అధికారులు నిర్ధారించారు. తాగునీటి పైపు లైన్లు మురుగు కాలువలో ఉండటం వల్ల నీరు కలుషితమై ఉండవచ్చని భావిస్తున్నారు. డయేరియాతో డిగ్రీ విద్యార్థి తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు (21), బండారు చిన వీరయ్య(63) మృతి చెందారు. వీరు ఇద్దరు మృతి చెందడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. డీఎంహెచ్‌వో డాక్టర్ రవి నేతృత్వంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కాలనీలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి డయేరియా లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తించి చికిత్స అందజేస్తున్నారు. కాలనీలో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టారు. వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ శిరి గ్రామాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు కాలనీలో పరిస్థితిని సమీక్షించారు.మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా దాచేపల్లి పరిస్థితిపై ఆరా తీసిన విషయం తెలిసిందే. డయేరియాతో ఇద్దరు చనిపోయిన విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన సీఎం.. డయేరియాకు కలుషిత నీరు కారణమా లేక.. వేరే కారణాలు ఏమన్నా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే దాచేపల్లిలో పరిస్థితిని ముఖ్యమంత్రికి కలెక్టర్ వివరించారు. బోర్లను మూసి వేసి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలంటూ సీఎం చంద్రబాబు ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు ఈరోజు స్థానికంగా ఉన్న బోర్లను మూసివేసిన నగరపంచాయతీ అధికారులు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు.

దుర్గమ్మ సేవలో మంత్రి నారాయణ

కాగా.. ఈరోజు ఉదయం మంత్రి నారాయణ విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సంధ్బంగా మంత్రికి ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనానంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనం పొందారు. అలాగే ఆలయ ఈవో కేఎస్ రామారావు అమ్మవారి లడ్డు ప్రసాదాన్ని , చిత్రపటాన్ని మంత్రి నారాయణకు అందించారు

## ప్రోత్సాహకం భారీగా తగ్గినా... 63 శాతం పెరిగిన సత్య నాదెళ్ల వేతనం!




మైక్రోసాఫ్ట్ షేర్లు 31 శాతానికి పైగా లాభపడ్డాయి. దీంతో మైక్రోసాఫ్ట్ మార్కెట్ వాల్యూ 3 ట్రిలియన్ డాలర్లను దాటింది. ఈ క్రమంలో సత్య నాదెళ్ల స్టాక్ అవార్డులు 39 మిలియన్ డాలర్ల నుంచి 71 మిలియన్ డాలర్లకు పెరిగాయి. సత్య నాదెళ్లకు చెల్లించే వాటిలో అధిక భాగం స్టాక్స్ రూపంలో ఉన్నాయి.అయితే, మైక్రోసాఫ్ట్‌లో అందించిన సేవలకు గాను సత్య నాదెళ్లకు 5.2 మిలియన్ డాలర్ల నగదు ప్రోత్సాహకం అందనున్నట్లు ఫైలింగ్‌లో తెలిపింది. ఆయనకు రావాల్సిన 10.7 మిలియన్ డాలర్ల కంటే ఇది తక్కువ. ప్రోత్సాహకంలో 5.5 మిలియన్ డాలర్ల కోత పడింది. అంటే మన కరెన్సీలో ఇది 46 కోట్లకు పైగా ఉంటుంది. జూన్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో పలు సైబర్ సెక్యూరిటీ ఉల్లంఘనల కారణంగా ప్రోత్సాహకం తగ్గినట్లుగా తెలుస్తోంది.

# వైఎస్సార్ అభిమానులకు షర్మిల మూడు పేజీల బహిరంగ లేఖ




తక్కువ చేసో చూడలేదు. నాన్న బతికి ఉన్నన్ని రోజులూ ఒకే మాట అనేవారు. 'నా' నలుగురు గ్రాండ్ చిల్డ్రన్ నాకు సమానం.

నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా.. అది వైఎస్సార్ మ్యాండేట్

వైఎస్సార్ బతికి ఉండగా స్థాపించిన అన్ని కుటుంబ వ్యాపారాల్లో నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కూ సమాన వాటా ఉండాలి. రాజశేఖర్ రెడ్డి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలే. అవి జగన్ మోహన్ రెడ్డి సొంతం కాదు. ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ 'గార్డియన్' మాత్రమే. అన్ని వ్యాపారాలు నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచి పెట్టాల్సిన బాధ్యత ఆయనదే. ఇది రాజశేఖర్ రెడ్డి మ్యాండేట్. వైఎస్సార్ ఈ ఉద్దేశం ఆయన బిడ్డలమైన మాకు, ఆయన భార్యకు, కేవీపీ రామచంద్రరావు, వైవీ సుబ్బారెడ్డి, విజయ సాయిరెడ్డి సహా సన్నిహితులందరికీ స్పష్టంగా తెలుసు. నాన్న బతికి ఉండగా స్థాపించిన అన్ని వ్యాపారాల్లో సరస్వతి, భారతి సిమెంట్స్, సాక్షి మీడియా, క్లాసిక్ రియాలిటీ, యలహంక ప్రాపర్టీ, ఇలాంటివి ఏమైనా.. నలుగురు గ్రాండ్ చిల్డ్రన్‌కు సమాన వాటా ఉండాలన్నది వైఎస్ఆర్ మ్యాండేట్.

జగన్ చెబుతున్నవన్నీ కుటుంబ ఆస్తులే..

ఒక్క సండూర్ మినహా రాజశేఖర్ రెడ్డి బతికున్నంత వరకు ఏ ఒక్క ఆస్తి పంపకం కూడా జరగలేదు. వైఎస్సార్ హఠాత్తుగా మరణించారు. తర్వాత కూడా ఏ ఆస్తి పంపకాలు జరగలేదు. ఈరోజు వరకు నాకు న్యాయంగా రావాల్సిన ఒక్క ఆస్తి కూడా నా చేతుల్లో లేదు. స్వార్జితం అని జగన్ మోహన్ రెడ్డి చెబుతున్న ఆస్తులన్నీ కుటుంబ ఆస్తులే. రాజశేఖర్ రెడ్డి బతికి ఉన్నప్పుడే ఆస్తులు పంపిణీ చేశారనేది అవాస్తవం. ఈరోజు సాక్షిలో చూపినట్లుగా మా తాతల ఆస్తి చిన్నప్పుడే నా పేరు మీద పెట్టినంత మాత్రాన, అది నాన్న నాకు పంచిన ఆస్తి కాదు. ఇతరులతో ఒక వ్యాపారంలో చిన్న భాగం నా పేరు మీద పెడితే అది ఆస్తి పంచి ఇచ్చినట్లు కాదు. ఆస్తి పంచడం అంటే ఇవిగో ఈ ఆస్తులు.. నీకు ఇక ఇంతే అని మా నాన్న నాకు చెప్పి ఉంటే అది ఆస్తి పంచేయడమంటే..! నేను జగన్ మోహన్ రెడ్డి ఆస్తుల్లో వాటా అడుగుతున్నాను అనేది హాస్యాస్పదం. ఇవన్నీ కుటుంబ ఆస్తులు కనుక రాజశేఖర్ రెడ్డి నలుగురు చిన్న బిడ్డలకు సమానంగా పంచాలి అనుకున్నారు. కాబట్టే ఈ రోజు వరకు వీటి గురించి మాట్లాడుతున్నాం.

ఏ స్వార్థం లేకుండా ఆయన పార్టీని భుజాలపై మోశాను..

నాకంటూ వ్యక్తిగతంగా ఈ ఆస్తులపై మోజు లేదు. వీళ్లు పెట్టిన హింసలకు ఈ ఆస్తులు కావాలనే కోరిక కూడా లేదు. కేవలం నా బిడ్డలకు ఈ ఆస్తులు చెందాలి అనేది రాజశేఖర్ రెడ్డి అభిమతం గనుక.. ఈ రోజు వరకు కూడా అమ్మైనా, నేనైనా తపన పడుతున్నాం. ఇప్పటికీ అమ్మ వెయ్యి సార్లు వీళ్లను అడిగి ఉంటుంది. వందల కొద్దీ లేఖలు రాసి ఉంటుంది. అయినా నా బిడ్డలకు చెందాల్సిన ఆస్తిలో ఒక్కటి కూడా ఇవ్వలేదు. రాజశేఖర్ రెడ్డి చనిపోయిన తర్వాత 10 ఏళ్లు జగన్ ఇబ్బందులు పడితే, అవి నా ఇబ్బందులు అనుకొని.. నా శక్తికి మించిన సాయం చేశాను. తోడబుట్టిన వాడికోసం నా బిడ్డలను సైతం పక్కనపెట్టి ఆయన్ను, ఆయన పార్టీని ఏ స్వార్థం లేకుండా నా భుజాల మీద మోశాను. ఆ 10 ఏళ్లు నా అవసరం ఉంది అనుకున్నారో.. ఏమో.. నన్ను బాగానే చూశారు. పెద్ద కూతురు అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఊహించినట్లుగానే గ్రాండ్ చిల్డ్రన్ నలుగురు సమానం అన్నట్లుగానే వ్యవహరించారు. ఆ 10 ఏళ్లలో రూ. 200 కోట్లు ఇచ్చామని చెప్తున్నది ఇందులో భాగంగానే. ఆ 10 ఏళ్లు నా బిడ్డలకు సమాన వాటా ఉందని గుర్తిస్తూ.. కంపెనీలోని డివిడెండ్‌లో సగం వాటా నాకు ఇవ్వడమే ఈ రూ. 200 కోట్లు. వాళ్లు చేసింది ఉపకారం కాదు. ప్రేమతో ఇచ్చింది అంతకంటే కాదు. నాకు సమాన వాటా ఉంది కాబట్టి డివిడెండ్‌లో సగం వాటా ఇచ్చారు. అది కూడా అప్పుగా చూపించమన్నారు" అని లేఖలో వైఎస్ షర్మిల పేర్కొన్నారు.వైఎస్సార్ కుటుంబంలో ఆస్తుల తగాదా రోజురోజుకూ ముదురుతుంది. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ అతడి చెల్లెలు ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ( మధ్య ఆస్తుల పంపకంపై బహిరంగ యుద్ధం జరుగుతుంది. ఈ సందర్భంగా వైఎస్సార్ అభిమానులు వాస్తవాలను గ్రహించాలంటూ మూడు పేజీల లేఖను శుక్రవారం విడుదల చేశారు.జగన్ ఏదైనా నమ్మించగలడంటూ లేఖను ప్రారంభించిన ఆమె వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బతికున్న కాలం నుంచి నేటి వరకు జరిగిన ఆస్తుల విషయంలో జరిగిన అంశాలను ఆమె ప్రస్తావించారు. రాజశేఖర్‌రెడ్డి స్థాపించిన అన్ని వ్యాపారాలు కుటుంబ వ్యాపారాలేనని, వాటికి జగన్‌మోహన్ రెడ్డి సొంతం కాదని, ఉన్న అన్ని కుటుంబ వ్యాపారాలకు జగన్ గార్డియన్ మాత్రమేనని స్పష్టం చేశారు.వైఎస్సార్ బ్రతికి ఉన్నంత వరకు ఏ ఒక్క ఆస్తి పంపకం కూడా జరగలేదని, ఈరోజు వరకు నాకు న్యాయంగా రావాల్సిన ఒక ఆస్తి కూడా నా చేతుల్లో లేదని వాపోయారు. నాన్న చనిపోయిన తరువాత జగన్ ఇబ్బందులు పడితే నా శక్తికి మించి సహాయం చేశానని, ఆయన స్థాపించిన పార్టీని ఏ స్వార్థం లేకుండా నా భుజాల మీద మోశానని పేర్కొన్నారు.

జగన్ సీఎం అయిన వెంటనే గుర్తు పట్టలేనంతగా మారిపోయారు..

2019లో జగన్ సీఎం అయిన వెంటనే గుర్తు పట్టలేనంతగా మారిపోయారని లేఖలో ఆరోపించారు. సీఎం అయిన నెలరోజులకే విడిపోదాం అంటూ ఇజ్రాయిల్ పర్యటనలో ప్రతిపాదన పెట్టారని అన్నారు. అమ్మ విజయలక్ష్మి మీద ఎన్‌సీఎల్‌టీలో కేసు పెట్టిన విషయం బయటకు వస్తే కుటుం ప్రతిష్ట బజారున పడుతుందన భయంతో తాము మాట్లాడలేదని అన్నారు. ఒక కుమారుడు తన తల్లికి తీసుకురాకూడని పరిస్థితిని తీసుకువచ్చారని విమర్శించారు. కుటుంబ బంధం, స్నేహ బంధంతో మనుషులు ఒక్కటవుతారు. కానీ ఆంధ్ర రాష్ట్రంలో వైఎస్సార్ బంధం ఏర్పరుచుకున్న ప్రతి వైఎస్సార్ బంధువుకి వివరణ ఇస్తున్నానని వెల్లడించారు .

## అనుమతులు ఉన్న వాటిని హైడ్రా కూల్చివేయదు

మూసీ పరీవాహక ప్రాంతంలోని నిర్వాసితులకు మద్దతుగా బీజేపీ హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా నిర్వహించింది. ఈ క్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి హైడ్రా కూల్చివేతలపై స్పందించారు.తాను మరోసారి స్పష్టంగా చెబుతున్నానని... గతంలో అనుమతులు ఉన్న నిర్మాణాలను హైడ్రా కూల్చివేయదని పునరు ద్ఘాటించారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయిలో నిలపడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమన్నారు. యుద్ధ ప్రాతిపదికన మెట్రో విస్తరణ చేస్తున్నట్లు చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఓఆర్ఆర్‌ను నిర్మించిందని గుర్తు చేశారు. ఇప్పుడు ఆర్ఆర్ఆర్‌ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే నిర్మిస్తోందన్నారు.

## జమ్మూ కాశ్మీర్ లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో కేంద్రం విఫలం అయింది

రాహుల్ గాంధీ ట్విట్టర్ స్పందించారు. రాహుల్ తన ట్వీట్‌లో సైనిక వాహనంపై జరిగిన పిరికిపంద దాడిలో మన వీర జవాన్లు వీరమరణం పొందారనే వార్త చాలా బాధాకరం. ఈ దాడిలో ఇద్దరు కూలీలు కూడా ప్రాణాలు కోల్పోయారు. అమరవీరులకు నివాళులర్పిస్తున్నాను. మృతుల కుటుంబాలందరికీ నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను" అని రాసుకొచ్చారు.అలాగే జమ్మూకశ్మీర్‌లో శాంతి భద్రతలను నెలకొల్పడంలో కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వ విధానాలు పూర్తిగా విఫలమయ్యాయి. వారు చెబుతున్న దానికి విరుద్ధంగా నిరంతర ఉగ్రవాద కార్యకలాపాలు, మన సైనికులపై దాడులు, పౌరులను లక్ష్యంగా చేసుకున్న హత్యల కారణంగా రాష్ట్రం ప్రమాదపు నీడలో జీవిస్తోందన్నది వాస్తవం అని విమర్శించారు. ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణమే జవాబుదారీతనం వహించాలని.. జమ్మూ కాశ్మీర్ లోయలో వీలైనంత త్వరగా శాంతిని పునరుద్ధరించాలని, సైన్యం, రాష్ట్ర పౌరులకు భద్రత కల్పించాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

నీది గాని ఆస్తి కోసం ఎవరితో చేతులు కలిపావు తల్లీ నువ్వు?

ఈ సందర్భంగా ఆయన షర్మిలపై విమర్శనాస్త్రాలు సంధించారు. నీది గాని ఆస్తి కోసం, అన్న ప్రేమతో ఇచ్చిన ఆస్తి కోసం ఎవరితో చేతులు కలిపావు తల్లీ నువ్వు? ఎవరిని జైలుకు పంపాలనుకుంటున్నావు తల్లీ నువ్వు? అంటూ ప్రశ్నించారు. "చంద్రబాబునాయుడితో చేతులు కలుపుతావా? రేవంత్ రెడ్డితో చేతులు కలుపుతావా? సునీతమ్మతో చేతులు కలుపుతావా? నువ్వు, సునీతమ్మ, చంద్రబాబు, రేవంత్ రెడ్డి... మీ నలుగురూ కలిసి కుట్ర పన్ని జగన్ ను చిక్కుల్లోకి నెట్టాలనుకున్నారు. మరో 16 నెలలో, మరో రెండు సంవత్సరాలో ఆయనను జైలుకు పంపాలని ప్రయత్నం చేస్తావా? చంద్రబాబు ప్రయత్నం చేస్తే ఓ అర్థముంది, రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తే ఓ అర్థముంది... నువ్వు తోడబుట్టిన దానివి, రక్తం పంచుకు పుట్టిన దానివి... నీలోనూ రాజశేఖర్ రెడ్డి రక్తమే ఉంది... ఎందుకింత నీచానికి ఒడిగడుతున్నావు నువ్వు? స్పష్టంగా చెబుతున్నా... తల జగన్ మోహన్ రెడ్డిది, కత్తి షర్మిల, చెయ్యి చంద్రబాబుది... చంద్రబాబు చేతిలో ఉన్న కత్తి షర్మిల... నరికితే కిందపడాల్సిన తల జగన్ ది. ఎంత దారుణానికి తెగించావు తల్లీ నువ్వు?" అంటూ రాచమల్లు ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# మూసీ పక్కన టెంపుల్స్ కూల్చే దమ్ముందా?

కీడు-మూసీ బాధితులకు బీజేపీ తోడు పేరుతో ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌కు సవాల్ చేస్తున్నాను. మూసీ పరివాహక ప్రాంతాల్లో బాధితులతో నివాసం ఉండటానికి మేం సిద్ధం. చంచల్ గూడ, చర్లపల్లి జైలుకు వెళ్లడానికి మేం రెడీ. మూసీ ప్రక్షాళనకు, సుందరీకరణకు మేం వ్యతిరేకం. పేద ప్రజల గూడు లేకుండా చేయవద్దని కోరుతున్నాను.మూసీకి రెండు వైపులా రిటైనింగ్ వాల్ కట్టండి. రేవంత్ అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్నా ఒక్క పేద వాడి ఇంటి పనికి కూడా శంకుస్థాపన చేయలేదు. పైసా, పైసా కూడబెట్టుకుని కట్టుకున్న పేదల గూడును కూల్చేస్తున్నారు. కష్టపడి కట్టుకున్న ఇళ్ళు కూల్చివేస్తుంటే ఏం చేయాలో తెలియక బాధితులు బిక్కుబిక్కుమంటున్నారు. పేద ప్రజలకు అండగా నిలబడే కార్యక్రమం బీజేపీ చేస్తుంది. మహిళలకు, రైతులకు హామీలు ఇచ్చి మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారు. మూసీ సుందరీకరణ కోసం గత ప్రభుత్వం కూడా పేదలను భయభ్రాంతులకు గురిచేశారు. బీఆర్ఎస్ బాటలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నారు. బీజేపీ నేతలు మూసీ పరివాహక ప్రాంత ప్రజల్లో పర్యటించి.. వారి బాధలు తెలుసుకున్నారు. మూసీ పరివాహక ప్రాంతంలో కమర్షియల్ కాంప్లెక్స్‌లు కట్టాలని రేవంత్‌కు కల వచ్చినట్టుంది.రేవంత్‌కి మరో సవాల్ చేస్తున్నా.. మూసీ పక్కన ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ము ఉందా?. మూసీ పరివాహక ప్రాంతం గురించి రేవంత్‌కి తెలుసా?. మూసీ పక్కన అనేక మైసమ్మ దేవాలయాలు, పోచమ్మ దేవాలయాలు, ముత్యాలమ్మ దేవాలయాలు ఉన్నాయి. వాటిని కూల్చేసే దమ్ముందా? అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ, కర్ణాటక ఎంపీలతో దక్షిణ మధ్య రైల్వే అధికారుల భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎంపీలు సురేష్ రెడ్డి, కావ్య, రఘునందన్, డీకే అరుణ పాల్గొన్నారు. నియోజకవర్గాల వారీగా రైల్వే అభివృద్ధిపై చర్చించారు. రైళ్ల హోల్డింగ్, కొత్త రైల్వే లైన్లతో పాటు అండర్ పాసులు, బ్రిడ్జిల నిర్మాణంపై చర్చ జరిగింది.ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యానికి అనుగుణంగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 90 శాతం రైల్వేలైన్ల విద్యుదీకరణ ప్రక్రియను పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామని.. 40 రైల్వేస్టేషన్లను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్‌లో రూ.650 కోట్లతో రైల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు.గతంలో ఎన్నడూ లేని విధంగా దక్షిణ మధ్య రైల్వేకు బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాం. దక్షిణ మధ్య రైల్వే పరిధిలో 5 వందే భారత్ రైళ్లు ఉన్నాయి. రానున్న రోజుల్లో మరిన్ని వందే భారత్ రైళ్లు తీసుకొస్తాం. రూ.720 కోట్లతో సికింద్రబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు వేగవంతగా జరుగుతున్నాయి. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి పనులు పూర్తవుతాయి. రూ. 430 కోట్లతో చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తాం. కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ సేవలు పొడిగించాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు మరో రూ.650 కోట్లు కావాల్సి ఉంటుందని కిషన్‌రెడ్డి వెల్లడించారు.జంట



నగరాల నుంచి యాదాద్రి లక్ష్మీనృసింహస్వామి ఆలయ దర్శనానికి వెళ్లే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నాం. ఎంఎంటీఎస్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం సుమారు 800 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉంది. రైల్వే అభివృద్ధి పనుల్లో రాష్ట్ర ప్రభుత్వం వెనుకడుగు వేసి, చేతులెత్తేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం సహకరించకపోయినా ఎంఎంటీఎస్ సెకండ్ ఫేజ్ కింద సర్వీసును పొడిగిస్తున్నాం. మొత్తం దక్షిణ మధ్య రైల్వే పరిధిలో రూ.33 వేల కోట్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ ఏడాది రైల్వే పనుల కోసం సుమారు 6 వేల కోట్లు బడ్జెట్ మంజూరు అయింది" అని కిషన్‌రెడ్డి తెలిపారు.

# ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ - 48 గంటల్లోపు నగదు జమ



ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ ప్రారంభమవుతాయని చెప్పారు. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి గ్యాస్‌ను బుక్ చేసుకోవచ్చన్నారు. మంత్రి మాట్లాడుతూ %౫%. సిలిండర్ బుక్ చేసుకోగానే ప్రజలకు ప్రభుత్వం నుంచి సమాచారం వెళుతుందన్నారు.24 నుంచి 48 గంటల్లో సిలిండర్‌ను అందిస్తామని ఆయిల్ కంపెనీలు చెప్పాయన్నారు. పట్టణాల్లో అయితే 24 గంటల్లోనే సరఫరా చేస్తామని తెలిపాయన్నారు. సిలిండర్ అందిన క్షణం నుంచి 48 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయిల్ కంపెనీలకు రూ.894 కోట్లు అందిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఈ నెల 29న ఆయిల్ కంపెనీలకు చెక్కు అందిస్తున్నామని మంత్రి వివరించారు.ఆంధ్రప్రదేశ్‌లో దీపావళి నుంచి ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ పథకానికి సంబంధించిన వివరాలను పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వివరించారు.ఈనెల 29 నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్స్ ప్రారంభమవుతాయని చెప్పారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి బుక్ చేసుకోవచ్చన్నారు."సిలిండర్ బుక్ చేసుకోగానే ప్రజలకు ప్రభుత్వం నుంచి సమాచారం వెళ్తుంది. 24 నుంచి 48 గంటల్లో సిలిండర్‌ను అందిస్తామని ఆయిల్ కంపెనీలు చెప్పాయి. పట్టణాల్లో అయితే 24 గంటల్లోనే సరఫరా చేస్తామని తెలిపాయి. సిలిండర్ అందిన క్షణం నుంచి 48 గంటల్లోపు వారి ఖాతాల్లో నగదు జమ అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆయిల్ కంపెనీలకు రూ.894 కోట్లు అందిస్తాం. సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఈ నెల 29న ఆయిల్ కంపెనీలకు చెక్కు అందిస్తున్నాం' అని మంత్రి వివరించారు

# మోదీ, జిన్‌పింగ్ భేటీ సఫలం.. భారత బోర్డర్‌లో కీలక పరిణామం




వాస్తవాధీన రేఖ(ఎల్ఏసీ) ఉద్రిక్తతలకు ముగింపు పలికేలా రెండు దేశాలు నిర్ణయం తీసుకున్నాయి. ఇందులో భాగంగానే సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైందని భారత రక్షణశాఖ అధికారులు వెల్లడించారు. తూర్పు లఢఖ్ సెక్టార్‌లోని రెండు కీలక ప్రాంతాలైన డెమ్చోక్, డెస్పాంగ్ నుంచి రెండు దేశాల బలగాలు వెనక్కి వెళ్తున్నట్టు అధికారులు చెప్పారు.అలాగే, ఈ ప్రాంతంలోని సైనిక సామగ్రి, ఇతర పరికరాలను భారత బలగాలు వెనక్కి తీసుకొస్తున్నట్టు పేర్కొన్నారు. లడఖ్ నుంచి పశ్చిమ దిశగా భారత బలగాలు, తూర్పు దిశగా చైనా బలగాలు వెనక్కి వెళ్తున్నాయి. ఇదే సమయంలో ఎల్ఏసీ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక నిర్మాణాలను కూడా ఇరు దేశాల బలగాలు తొలగిస్తున్నట్లు వెల్లడించారు. రెండు దేశాల బలగాలు అక్కడ నుంచి వెళ్లిపోయిన తర్వాత మరికొన్ని రోజుల్లోనే డెస్పాంగ్, డెమ్చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను మళ్లీ ప్రారంభించనున్నట్టు సమాచారం.ఇదిలా ఉండగా.. తూర్పు లడఖ్‌లోని గాల్వాన్ లోయలో 2020 జూన్ 15న భారత్-చైనా సైనికుల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణ ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. ఈ సందర్భంగా భారత్‌కు చెందిన 20 మంది జవాన్లు వీర మరణం పొందారు. ఇదే సమయంలో చైనా కూడా తన సైన్యాన్ని కోల్పోయింది. దీంతో, నాటి నుంచి ఎల్ఏసీ వెంబడి రెండు దేశాల బలగాలు భారీ సంఖ్యలో మోహరించాయి. అయితే, గాల్వాన్ దాడిలోనే తెలంగాణకు చెందిన కల్నల్ సంతోష్ బాబు వీర మరణం పొందారు.నైపుణ్యం కలిగిన భారత శ్రామిక శక్తి కోసం వీసాల సంఖ్యను పెంచేందుకు జర్మనీ నిర్ణయించింది. ఈ సంఖ్యను 20వేల నుంచి 90వేలకు పెంచిందని ప్రధాని మోదీ (%వీశీఎఱ%) తాజాగా వెల్లడించారు.18వ ఆసియా ఫసిఫిక్ కాన్ఫరెన్స్ ఆఫ్ జర్మన్ బిజినెస్‌లో ప్రధాని మాట్లాడుతూ.. రాబోయే 25ఏళ్లకు వికసిత్ భారత్ కోసం రోడ్‌మ్యాప్ రూపొందించామని ఈ సందర్భంగా తెలిపారు."ఫోకస్ ఆన్ ఇండియా పేరిట జర్మనీ క్యాబినెట్ ఒక పత్రాన్ని విడుదల చేయడం ఆనందంగా ఉంది. నైపుణ్యం కలిగిన భారతీయ ఉద్యోగులకు వీసాల సంఖ్యను 20 వేల నుంచి 90 వేలకు పెంచాలని జర్మనీ నిర్ణయించింది. భారత శ్రామిక శక్తిపై జర్మనీ ఉంచిన విశ్వాసం అద్భుతం. ఈ నిర్ణయం ఆ దేశ వృద్ధికి దోహదం చేస్తుంది. భారత్ తయారీ కేంద్రంగా మారింది. భారత్, జర్మనీ భాగస్వామ్యం కేవలం లావాదేవీలకే పరిమితం కాదు.. రెండూ బలమైన ప్రజాస్వామిక పరివర్తన భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. ప్రపంచం ఉద్రిక్తతలు, సంఘర్షణ, అనిశ్చితితో ఉన్న సమయంలో ఇరు దేశాల వ్యూహాత్మక బంధం బలోపేతమవుతోంది. యుద్ధం సమస్యలను పరిష్కరించలేదు.. శాంతి కోసం సాధ్యమైనంత సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగానే ఉంటుంది" ప్రధాని మోదీ అన్నారు.మూడురోజుల పర్యటనలో భాగంగా గురువారం జర్మనీ ఛాన్సలర్ ఒలాఫ్ షోల్జ్ భారత్‌కు వచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో సమావేశం నిర్వహించుకుంటున్నామని వ్యాఖ్యానించారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థిక వ్యవస్థ అని కొనియాడారు.

## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): యర్రగొండపాలెం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు




మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో 100 రూపాయల సభ్యత్వ నమోదు చేసుకోవాలని, ప్రమాద బీమాను 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచడంతో పాటు వారి కుటుంబానికి విద్య, వైద్య సహాయాలను కూడా తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని తెలిపారు. పార్టీ శాశ్వత సభ్యత్వం కింద లక్ష రూపాయలతో శాశ్వత సభ్యుడితో పాటు మరిన్ని లాభాలను తెలుగుదేశం పార్టీ వారికి అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో యర్రగొండపాలెం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాకల విద్యార్థులు




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాకల విద్యార్థిని,విద్యార్థులు ముగ్గురు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ డి.వివిఎస్ ప్రసాద్ తెలిపారు. అండర్-17 బాల బాలికల జిల్లా స్థాయి కబడ్డీ ఎంపికలు ఒంగోలు పివిఆర్ మున్సిపల్ హై స్కూల్ లో 24/10/24 వ తేదీన జరిగినాయి. ఈ సెలక్షన్స్ ప్రక్రియలో సత్తా చాటిన పాకల విద్యార్థులు ముగ్గురు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి.హజరత్తయ్య తెలిపారు. బాలికల విభాగంలో కె.సిపోరా,ఎ.హేమలత బాలుర విభాగంలో వి.ప్రశాంత్ ఎంపికైనారు. వీరు ఈనెల 27నుంచి 29 వ తేదీ వరకు అన్నమయ్య జిల్లా రాయచోటిలో జరిగే రాష్ట్ర కబడ్డీ పోటీలలో పాల్గొనున్నారు. ఎంపికైన విద్యార్థిని,విద్యార్థులను గ్రామస్తులు,ఉపాధ్యాయులు అభినందించారు

## టంగుటూరులో జరిగిన టిడిపి సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు




టంగుటూరు, రిపోర్టర్ - వెంకటేశ్వర్లు (శుభోదయం న్యూస్): స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి టంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు కామని విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన




టంగుటూరు పట్టణ ప్రముఖ పారిశ్రామికవేత్త మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమానికి రావలసి ఉండగా అనివార్య కారణాల వలన ఆయన రాలేకపోవడం జరిగిందన్నారు. తదనంతరం జయంత్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. కనుక కొండపి నియోజకవర్గ స్థాయిలో టంగుటూరు మండలం టిడిపి సభ్యత నమోదు విషయంలో మొదటి స్థానంలో ఉండేటట్లుగా ప్రతి గ్రామ మండల స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుడి ఈ సభ్యత నమోదు కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా ఈ పథకం యొక్క ఆవశ్యత గురించి మాట్లాడుతూ పార్టీ కార్యకర్త వారి కుటుంబ సభ్యుల శ్రేయస్సు దృష్ట్యా ఐదు లక్షల ఇన్సూరెన్స్ మరియు మట్టి ఖర్చుల నిమిత్తం సత్వరం పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పట్టణ అధ్యక్షులు కామని నాగ శ్రీను మండల తెలుగు యువత నాయకులు అబ్బూరి అవినాష్ మహిళా నాయకురాలు తోకల భారతి మండల పార్టీ సెక్రెటరీ మేడికొండ రవీంద్ర ఎస్సీ సెల్ నాయకులు భాస్కర్ ధర్నాసి బ్రహ్మానందం కారుమంచి టిడిపి నాయకులు ఈదర ప్రభాకర్ కాకుటూరి వారిపాలెం నాయకులు పిడికిటి ఎలమంద జమ్ములపాలెం నాయకులు చిరుమామిళ్ల శ్రీను జయవరం నాయకులు మోపర్తి సుధాకర్ మరియు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అనారోగ్యంతో మృతి చెందిన వృద్ధుని అంత్యక్రియలు పూర్తి చేసిన మే ఐ హెల్ప్ ఫౌండేషన్





యాడికి, అక్టోబర్ 26, మండల రిపోర్టర్ - బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్): మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో నివాసముంటున్న మాయకుంట్ల నారాయణ (73)చాలా రోజులుగా అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతుడికి ఒక కొడుకు (మాయకుంట్ల నరసింహ) మాత్రమే ఉండడం చేత బంధువులు ఎవరు అంత్యక్రియలు చేయడానికి ముందుకు రాకపోవడంతో యాడికి ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ ని సంప్రదించడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ తరపున సభ్యుల వెళ్లి మాయకుంట్ల నారాయణ చివరి మజిలీ ని పూర్తి చేయడం జరిగింది. కొడుకులు లేనివారికి బంధువులు అంత్యక్రియలు చేయడానికి ముందుకు రాని వారికి మీ ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవలు ఎనలేనివని మాయకుంట్ల నరసింహ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, జొన్నల వెంకటేశు, సాకారే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ మోహన్, కావల సుధాకర్ (వెంకటాంపల్లి) పాల్గొనడం జరిగింది. నారాయణ (73)చాలా రోజులుగా అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతుడికి ఒక కొడుకు (మాయకుంట్ల నరసింహ) మాత్రమే ఉండడం చేత బంధువులు ఎవరు అంత్యక్రియలు చేయడానికి ముందుకు రాకపోవడంతో యాడికి ఫౌండేషన్ మరియు వేడుకాపుర ఫౌండేషన్ ని సంప్రదించడం జరిగింది. విషయం తెలుసుకున్న వెంటనే ఫౌండేషన్ తరపున సభ్యుల వెళ్లి మాయకుంట్ల నారాయణ చివరి మజిలీ ని పూర్తి చేయడం జరిగింది. కొడుకులు లేనివారికి బంధువులు అంత్యక్రియలు చేయడానికి ముందుకు రాని వారికి మీ ఫౌండేషన్ సభ్యులు చేస్తున్న సేవలు ఎనలేనివని మాయకుంట్ల నరసింహ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశాడు. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ గౌరవధ్యక్షులు చందగాని ధ్రువ నారాయణ, జొన్నల వెంకటేశు, సాకారే శంకరప్ప, గాంధీజీ స్కూల్ రామ మోహన్, కావల సుధాకర్ (వెంకటాంపల్లి) పాల్గొనడం జరిగింది.

## ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డితో కలిసి కావలిని కనక పట్టణం చేస్తాం

### టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్





కావలి (శుభోదయం న్యూస్) : కావలినియోజకవర్గంలో తెలుగుదేశంపార్టీకిఅత్యధిక మెజారిటీతో విలక్షణతీర్పుఇచ్చిన కావలినియోజకవర్గ ప్రజలరుణం తీర్చుకుంటానని తెలుగుదేశం పార్టీజాతీయప్రధానకార్యదర్శి బీద రవిచంద్రయాదవ్ తెలిపారు. శనివారం కావలిపట్టణంలోని ఎమ్మెల్యేకార్యాలయంలోజరిగిన తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదుకార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీదరవిచంద్ర విచ్చేశారు. సభ్యత్వనమోదుకార్యక్రమాన్ని ఘనంగాప్రారంభించారు. కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి, బీద రవిచంద్ర యాదవ్ చెరొక లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ జీవితకాలసభ్యత్వాలను తీసుకున్నారు. టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు,



నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు కోట రమేష్, సీనియర్ టిడిపి నాయకులు తిరివీధి ప్రసాద్, సింగం శెట్టి పద్మావతి శ్రీదేవి లక్ష రూపాయలు చెల్లించి జీవితకాల సభ్యత్వాలను తీసుకున్నారు. అనంతరం బీద రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీ సాధించామని, అలాగే సభ్యత్వాల్లో కూడా జిల్లాలో అగ్రగామిగా నిలిచి సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. మన మీద బాధ్యత పెరిగిందని, ప్రతి ఒక్కరికీ అండగా నిలవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఐదేళ్లపాటు నియోజకవర్గంలో విధ్వంసం జరిగే అభివృద్ధికి దూరంగా ఉండిపోయిందన్నారు. కావలి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి దృఢ నిశ్చయంతో ఉన్నారని తెలిపారు. ఇద్దరం కలిసి నియోజకవర్గానికి ఒక మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసి కావలిని కనకపట్నం చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి తో కలిసి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. గతంలో టీడీపీ ప్రభుత్వం తెచ్చిన ఏ పథకం వైసీపీ ప్రభుత్వంలో పూర్తి కాలేదని తెలిపారు. నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసి యువతకు ఉపాధి లభించేలా చూస్తామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ వైసీపీ అరాచక విధ్వంస పాలనకు చరమగీతం పాడింది పార్టీ కార్యకర్తలేనని కొనియాడారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని టీడీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈరోజు లాంచనంగా ప్రారంభించడం జరిగిందని, అలాగే కావలి లో తెలుగు తమ్ముళ్ల ఆనందోత్సాహాల మధ్య ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యకర్తలకు కొదవ లేని పార్టీ తెలుగుదేశం పార్టీ అని, నిరంతరం ప్రజాసేవకు నిమగ్నమైన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. కార్యకర్తల చొరవ, శ్రద్ధ, వారి కష్టం, వారి కఠోర శ్రమతో రాష్ట్రంలో రాక్షస పాలన పోయి చంద్రబాబు ప్రభుత్వం రావడం జరిగిందన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటూ ఎల్లప్పుడూ కాపాడుకుంటానని తెలిపారు. కార్యకర్తల సంక్షేమం కోసం జనవరి నుండి ప్రత్యేక ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. రూ.100 చెల్లించి సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు అనుకోని ప్రమాదం సంభవించినప్పుడు 5 లక్షల ప్రమాద బీమా లభిస్తుందని, మట్టి ఖర్చుల కింద రూ. 10 వేలు అందజేయబడుతుందని తెలిపారు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం కార్యకర్తలకు ఒక వరం లాంటిదని అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలకు సభ్యత్వం లభించేలా నాయకులు చూడాలని అన్నారు. బీద రవిచంద్ర సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. లక్షకు పైచిలుకు సభ్యత్వాలు చేసి అగ్రగామిగా నిలుద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులతో చేతులు కలిపి ప్రభుత్వానికి గండి కొడుతున్న తాసిల్దార్ అంబేద్కర్



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన పరవాడ ఎమ్మార్వో ఆఫీస్ కొత్తగా వచ్చిన ఎమ్మార్వో పేరు అంబేద్కర్. ఒక మహనీయుడు పేరు పెట్టుకుని ఎన్నో దౌర్జన్యాలు పాల్పడుతున్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ పేద ప్రజలకు న్యాయం జరిగేలా ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలియని వారు ఉండరు. అయితే ఆ మహనీయుని పేరు పెట్టుకున్నందుకు కనీసం కొద్దో గొప్పో ప్రజలకు ఉపయోగపడే పనులు చెయ్యాలి. కానీ ఈయన మాత్రం పేద వారికీ మంచి చెయ్యడం కాదు.... ఆయన జేబు నిప్పుకోవడమే లక్ష్యంగా పని చేస్తున్నాడు. గతంలో వైజాగ్ లో ఉన్న ఆనందపురం ఎన్నో అరాచకాలు పనులు చేసి చెడ్డ పేరు తెచ్చుకున్న అంబేద్కర్... ప్రస్తుతం అనకాపల్లి జిల్లా పరవాడ గ్రామానికి వచ్చారు. ఇక్కడ కూడా అదే పరిస్థితి. గతంలో ఇంక్రిమెంట్లు లేకపోవడం వల్ల ప్రభుత్వం నుంచి వచ్చే ఆదాయం ఎలా సంపాదించుకోవాలని, ప్రభుత్వానికి తీవ్ర గండి కొడుతున్నారు. డాక్యుమెంట్స్ అలాగే భూ కబ్జాలు, సెటిల్మెంట్స్ పరవాడ మండలంలో ప్రజా ప్రతినిధితో చేతులు కలిపి తీవ్రంగా దోచేస్తున్నారు అంబేద్కర్. ఎమ్మార్వో ఆఫీస్ వెనకాల ఎంతో భూమి కబ్జా అయిపోయింది. అంతేకాకుండా కొండలు గ్రావెల్ గడ్డవాగులు చెట్టు పుట్ట ఏది వదలకుండా మొత్తం దోచేస్తున్నారు. ఇలాంటివారు మన పరవాడ మండలంలో ఉంటే కొన్నాళ్ళకి మొత్తం స్వాహా అవ్వడం ఖాయం. పెద్ద పెద్ద రాజకీయ నాయకులు మీద ప్రజా ప్రతినిధి మీద ప్రతాపం చూపించలేని అంబేద్కర్ నిరుపేదలు పొట్ట కొడుతున్నారు. ఇకనైనా ప్రజలకు మంచి చేసి.... ఆ మహానుభావుని పేరు సార్థకం చేసుకుంటారని ఆశిద్దాం.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



రెంటచింతల, మండల రిపోర్టర్- పల్చూరి శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్): స్థానిక ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. రెంటచింతల వాసియైన చిరుమామిళ్ల లింగయ్య (59) వ్యక్తిగత పనిపై రెంటచింతల నుంచి గురజాల వైపుకు మోటార్ సైకిల్ పై రాత్రి 7 గంటల సమయంలో బయలుదేరగా హొసన్నా మందిరం సమీపంలో మోటార్ వాహనం అదుపుతప్పి పక్కనున్న మట్టి కుప్ప పైకి ఎక్కి పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. అక్కడ రహదారి విస్తరణ పనులు జరుగుతున్న క్రమంలో వ్యక్తి ప్రమాదానికి గురయ్యాడన్న సమాచారంతో పోలీసులు వెంటనే అతనిని మెరుగైన చికిత్సకై పిడుగురాళ్లకు తరలించగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య సుజాత, ఇద్దరు సంతానం.

## సీసీ రోడ్లు పనులు ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు కిలారి కొండయ్య




లింగసముద్రం, రిపోర్టర్ కే సురేష్ (శుభోదయం న్యూస్): లింగసముద్రం మండలం పెంట్రాల పంచాయితీలో ఎస్సీ కాలనీలో అంతర్గత సిసి రోడ్లు పనులు ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా అక్కడ ఉన్నటువంటి ప్రజలు తన వాడలో జరుగుతున్నటువంటి అంతర్గత రోడ్ల విషయమై ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాసులు ఇంజనీరింగ్ అసిస్టెంట్ వెంకటేష్ మరియు టిడిపి నాయకులు కిలారి కొండయ్య పాల్గొన్నారు.

## భద్రత పాటించలేని ఫార్మ ఇండస్ట్రీలు అమాయకమైన కార్మికులు బలి

### ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్న కార్మికులు

విశాఖ, ఉమ్మడి జిల్లా బ్యూరో - షేక్ ఇస్మాయిల్ (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన. జవహర్లాల్ నెహ్రూ ఫార్మాసిటీ లో వందల కొద్ది కంపెనీలు సరైనటువంటి భద్రత పరిమాణమే లేదు కొన్ని కంపెనీలో ఏటువంటి సేఫ్టీ పరిగణం కూడా ఉండదు పొట్ట కూటికి వచ్చిన కార్మికులను ఒక బలి పశువుల వాడుకుంటున్నారు తప్ప సరైన భద్రత కల్పించడం లేదు. అంతేకాకుండా ఎన్నో కంపెనీలో లెక్కలేని మంది కార్మికులు బలైపోయారు ఎప్పటికప్పుడు ఈ కంపెనీ చుట్టూ కాంట్రాక్టర్లు రాజకీయ నాయకులు అధికారులు ఈ కంపెనీని చుట్టూ రాబందుల్లాగా కాపలా కాస్తున్నారు ముఖ్యంగా రక్షక వ్యవస్థ కూడా ముందుగానే ఉంటుంది కొంతమంది వార్త పత్రికలు అండదండ ఉండడంతో కంపెనీలో జరిగిన విషయాలు కూడా బయట పడకుండా కాపలా కాస్తున్నారు అందుకే కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్న ఈ ఫార్మా కంపెనీలు ఏదైనా సంఘటన జరిగితే వాళ్ళ ఫ్యామిలీ డబ్బుతో కొనేస్తున్నారు

మనిషి ప్రాణం విలువ డబ్బా అని లభిస్తున్నారు ప్రజాసంఘాలు ఇదిలా ఉండగా గతంలో అచ్చుతాపురం ఫార్మా కంపెనీలు కూడా ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగాయి కొన్ని కంపెనీలు అయితే ఏ విషయాలు బయటకు రాకుండా కమ్మ గుట్టు వ్యవహారింపులు చేస్తున్నారు ఈరోజు జరిగినటువంటి సంఘటన విజయశ్రీ ఆర్గానిక్స్




పరిశ్రమలో ఒక కార్మికుడు సేఫ్టీ లేకపోవడం వల్ల శుక్రవారం సాయంత్రం కనకారావు అనే కార్మికుడు ఒక రాడ్ సహాయంతో లిఫ్ట్ సరిచేస్తుండగా ఒక్కసారిగా 20 మీటర్ల కిందికి పడడంతో కార్మికుడు పడిపోయాడు . ఎందుకంటే సరైనటువంటి భద్ర పాటిస్తే ఇన్ని ఘోరాలు జరగవు కదా అని ప్రజాసంఘాలు వ్యక్తం చేస్తున్నారు పొట్టకూటి కోసం వచ్చిన కార్మికులను ఇలా బలి పశువులు చేస్తారా ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం చేస్తున్నారు చీకటి పడితే చాలు ఈ ఫార్మా ఇండస్ట్రీలో నుంచి వచ్చే పొల్యూషన్ గ్రామాల్లో ప్రజల తీవ్ర ఇబ్బంది పడుతున్నారు పోలీసులు కంట్రోల్ బోర్డు ఏం చేస్తుంది ఎప్పటికప్పుడు పి హెచ్ చెక్ చేయాలి కదా ఎందుకంటే వాళ్ల వాటా వాళ్లకి వచ్చేస్తుంది అధికారులు వాటా అధికారులకు వస్తుంది మరి కొమ్ముకాస్తున్న రాబందులు వాటా రాబందులకు వచ్చేస్తున్నాయి మరి ప్రజలు ఎలా బలే పోతే వీలుకేంటి. కొన్ని కంపెనీలు ఖర్చు తగ్గించుకోవడానికి రాంకీ కి వెళ్ళవలసిన ఈప్లెంట్ వాటర్ రాంకీ పంపించకుండా నేరుగా కాలువలు ద్వారా వదిలేస్తున్నారు ఎన్నో ప్రాణం మూగజీవులు బలి అయిపోయారు గ్రామాల్లో వాటర్ కాలుష్యం కలిసిపోయి ప్రజలందరూ తీవ్ర ఇబ్బంది పడుతూ కిడ్నీ వ్యాధులు గుండె పేషెంట్లు మంచాన్ని పడి అంత తీవ్ర ఇబ్బందితో దుఃఖపడుతున్నారు ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు చిన్నపిల్లలు కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ఈ ఫార్మా ఇండస్ట్రీలు వల్ల ఎన్నో ఘోరాలు జరుగుతున్నా సరే ఈ అధికారులకు మాత్రం కావలసింది ముడుపులు!

## అనకాపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధి ధ్యేయం

- అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్



బుచ్చయ్యపేట మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): అనకాపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధి ధ్యేయమని, వచ్చే నవంబర్ నెలలో నక్కపల్లి ప్రాంతానికి ప్రధాని నరేంద్ర మోడీ రానున్నట్లు అనకాపల్లి ఎంపీ సీ.ఎం రమేష్ తెలిపారు. శనివారం అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం పి. భీమవరం గ్రామం లో బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఈర్లే శ్రీరామ మూర్తి గారి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ అభినందన సభ లో ముఖ్యఅతిథిగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.పీ సీఎం



రమేష్ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం స్థానిక ప్రజా ప్రతినిధులు కట్టుబడి ఉన్నారని భారత ప్రధాని నరేంద్ర మోడీ వచ్చే నెల రోజుల్లో అనకాపల్లి జిల్లాలో నక్కపల్లిలో కొత్తగా మంజూరైన ఇండస్ట్రియల్ కారిడార్కు శంకుస్థాపన కార్యక్రమానికి హాజరవడానికి సానుకూలంగా స్పందించారని మన ప్రాంతానికి మోదీ విచ్చేసి అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో భారతీయ జనతా పార్టీకి భారీ మెజారిటీ ఇచ్చిన ప్రజలకు మోదీ ధన్యవాదాలు తెలియజేస్తారు అని పేర్కొన్నారు. అదేవిధంగా మరిన్ని భారీ పరిశ్రమలు జిల్లాకు వస్తున్నట్లు మాడుగుల ప్రాంతంలో ఇప్పటికే సెజ్ మంజూరు కొరకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని. అనేక రంగాల పరిశ్రమలు స్థాపన ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని, ప్రాంత రైతాంగానికి పూర్తిగా అండగా ఉంటామని, ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ప్రాంత ప్రజలకు సాగునీరు తాగునీరు కల్పనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, అర్బన్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పివీఎస్ఎన్ రాజు, ఎమ్మెల్సీ పాకలపాటి రఘు వర్మ, మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, స్థానిక కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నరు.

## యాడికి లో టిడిపి సభ్యత్వ నమోదు ప్రారంభం



యాడికి అక్టోబర్ 26 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ (శుభోదయం న్యూస్) మండల కేంద్రంలో శనివారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం కన్వీనర్ రుద్రమ నాయుడు ఆధ్వర్యంలో ప్రారంభమైంది. సభ్యత్వ నమోదుకు పార్టీ ప్రతినిధులకు వంద రూపాయలు చెల్లించి సభ్యత్వ నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాట్లాడుతూ సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికి ఐదు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం రెండు నెలలు ఉంటుందన్నారు. సభ్యత్వ కార్డు వ్యాలిడిటీ రెండు సంవత్సరాల వరకు ఉంటుందన్నారు. ప్రత్యేక లింక్ ద్వారా ఎవరైనా తమ స్మార్ట్ ఫోన్ లో సభ్యత్వ నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ ఎంపీటీసీ దడియాల ఆది, ఐ టి డి పి అధ్యక్షుడు నరసింహ చౌదరి, నిట్టూరు సర్పంచ్ రాజారెడ్డి,తెలుగు యువత ఉపాధ్యక్షు తాంద్ర విక్రమ్, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు మధురాజు, వడ్డెర సంఘం అధ్యక్షులు బొట్టు శేఖర్, నీలకంఠారెడ్డి, మైనారిటీ అధ్యక్షుడు సుభాన్, బీసీ సెల్ ఉపాధ్యక్షుడు దాసరి చంద్ర, వెంకటేష్, గోపి, భాష, మహమ్మద్, చంద్రశేఖర్ , నెట్టికంటి, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించిన మండల టీడీపీ నాయకులు...



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు పత్తికొండ శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి తిరుపాల్ నాయుడు సమక్షంలో బొందిమడుగుల గ్రామపంచాయతీ సర్పంచ్ యండ చౌడప్ప,గ్రామ సర్పంచ్ సలహాదారులు ఎస్.ప్రతాప్ యాదవ్ ఆధ్వర్యంలో తుగ్గలి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం రోజున ఘనంగా ప్రారభించారు. ఈ సందర్భంగా తుగ్గలి మండల టీడీపీ అధ్యక్షులు ఆర్ తిరుపాల్ నాయుడు,టీడీపీ నాయకులు మాట్లాడుతూ టీడీపీ పార్టీ సభ్యత్వం రేపటి భవిష్యత్ కు ఆదర్శమని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ముందు చూపుతో టీడీపీ నాయకుల,కార్యకర్తల సంక్షేమం కోసం 2024 నుంచి 2026 టీడీపీ పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను అక్టోబర్ 26వ తేదీన ప్రారంభించడం సంతోషంగా ఉన్నదని,పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలకు అనుకోని సంఘటనలలో ఏదైనా ప్రమాధం జరిగినపుడు పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కుటుంబానికి భీమా వర్తించి,కుటుంబ సభ్యులు ఆర్థికంగా వెసులుబాటుకు కోదువ ఉండకూడదని,వంద రూపాయలు కట్టి టీడీపీ పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కుటుంబ సభ్యులకు భీమా వర్తించిన వారు అకాల మరణం చెందినప్పుడు తెలుగుదేశం పార్టీ నుంచి 5లక్షల రూపాయలు కుటుంబానికి ఆర్థికంగా పార్టీ నాయకత్వం పూర్తి భాధ్యత వహిస్తుందని వారు తెలియజేశారు. గ్రామాలలో ఉన్న ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు వారి కుటుంబంలో ఉన్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళా,పురుషులు తప్పకుండ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవాలని మండల టీడీపీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రాతన గ్రామ మాజీ సర్పంచ్ మనోహర్ చౌదరి,టీడీపీ తెలుగుమహిళా అధ్యక్షురాలు రాతన ఈరమ్మ,ఎద్దులదొడ్డి యూనిట్ ఇంచార్జ్ శ్రీనివాసులు గౌడ్,తెలుగు రైతు అధ్యక్షులు రాతన మైరాముడు, రాంకొండ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ మసాలా, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు,నునుసరాళ్ళ గ్రామ మాజీ సర్పంచ్ రంగారెడ్డి,నల్లగుండ్ల కుషినేని రవి కుమార్,ఈ.మునేశ్వర గౌడ్, మామిళ్లకుంట తిమ్మప్ప, ఆర్.ఎస్ పెండేకల్ టీడీపీ నాయకులు షేక్ చాంద్ బాషా, నునుసరాళ్ళ టీడీపీ నాయకులు రామాంజినేయులు,ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్ గౌడ్,వెంకటరాముడు, బొగ్గుల బ్రహ్మయ్య,రాంకొండ గ్రామ టీడీపీ కార్యకర్తలు బి.ప్రసాద్,ఐటీడీపీ నాగరాజు,బొందిమడుగుల గ్రామ టీడీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఉసేన్, చిన్న ఉసేన్,ధనంజయ,లక్ష్మీ నారాయణ ఇస్మాయిల్,నాగరాజు,లక్ష్మణ స్వామి మరియు టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం సభ్యత నమోదు కార్యక్రమం ప్రారంభించిన తెదేపా నాయకులు



తనకల్లు (శుభోదయం న్యూస్): సత్య సాయి జిల్లా కదిరి నియోజకవర్గం శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు తనకల్లు మండలం కొక్కంటి గ్రామం నందు బూత్ కన్వీనర్ మధుకర్ నాయుడు గిరిధర్ నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత కార్యక్రమం జోరుగ ప్రారంభించిన తెదేపా నాయకులు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి తెలుగుదేశం పార్టీ భీమ ప్రకటించిందో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు సభ్యత నమోదుస్తూ అయ్యేవిధంగా ఈరోజు నుంచి సభ్యత నమోదు వంద రూపాయలు తీసుకొని ప్రతి ఒక్కరికి కూడా సభ్యత నమోదు చేయడం జరుగుతుంది ప్రతి ఒక్క పంచాయతీలో పార్టీ నాయకులు పాల్గొని ఈ కార్యక్రమ విజయవంతం చేసే విధంగా చురుగ్గా పాల్గొనాలని వారు కోరారుఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున బూత్ కన్వీనర్ మధుకర్ నాయుడు గిరిధర్ నాయుడు సభ్యత నమోదు కార్యక్రమానికి పక్క నియోజకవర్గము నుంచి ఆపరేటర్ గాఅజయ్ కుమార్ హరి గారు కూడా హాజరయ్యారు ప్రశాంత్ నాయుడు హెూసూర్ రమణ శంకర స్వామి శ్రీరాములు సుబ్బిరెడ్డి రమణ వాల్మీకి అశోక్ పులి మహేష్ ఆదినారాయణ మహబూబ్ బాషా ఇరాన్ సాబ్ వెంకటరమణ తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

తనకల్లు (శుభోదయం న్యూస్): తనకల్లు మండలం బాలసముద్రం పంచాయతీలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 10 గంటలకు బాలసముద్రం పంచాయతీ చంద్రబాబునాయుడు కాలనీలో తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం ఉంటుందనీ, ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అందరూ హాజరై ఈ కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నామనిజిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూషణ ఓ ప్రకటనలో తెలిపారు.

## మహిళా సాధికారత లక్ష్యంగా మెప్మా అర్బన్ మార్కెట్





స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గౌరవనీయులైన నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మహిళా సాధికారతే లక్ష్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు తయారుచేసిన ఉత్పత్తులను ప్రదర్శన మరియు అమ్మకానికి జింఖానా గ్రౌండ్స్ వద్ద గల అనుగ్రహ దేవి గుడి వద్ద, పటమట రైతు బజార్ వద్ద విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో మెప్మా అర్బన్ మార్కెట్ను యు సి డి విభాగం వారు ఏర్పాటు చేశారు. ఈ మెప్మా అర్బన్ మార్కెట్లో స్వయం సహాయక బృందం మహిళలందరూ తాము తయారుచేసిన ఉత్పత్తులను ప్రదర్శించటమే కాకుండా ఉత్సాహభరితంగా అమ్మకాలు చేశారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు ఏర్పాటు చేస్తున్న మెప్మా అర్బన్ మార్కెట్ ద్వారా మహిళా సాధికారతమే కాకుండా మహిళలకు ఆర్థికంగా స్థిరపడే అవకాశాన్ని కల్పిస్తున్నట్లుగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. శనివారం నిర్వహించిన మెప్మా అర్బన్ మార్కెట్లో ఇంచార్జ్ పి వో యు సి డి మరియు జాయింట్ డైరెక్టర్ అమృత్ డాక్టర్లత, యు సి డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జిల్లా వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్తలతో సమావేశం



స్టేట్ బ్యూరో- కోటేశ్వరరావు (శుభోదయం న్యూస్) : వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరుకు మరియు అనుబంధ విభా కమిటీలను నూతనంగా నియమంచాలని నిర్దేశించిన సందర్భంగా శనివారం నాడు ఎన్టీఆర్ జిల్లా. వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీలు మరియు పార్టీ అభివృద్ధి గురించి దిశా నిర్దేశం చేయడం జరిగింది. 3-నవంబర్-2024 తేదీన విజయవాడ, శేషాసాయి కళ్యాణ మండపంలో జరిగే ఎన్టీఆర్ జిల్లా వైసీపీ నాయకులు, కార్యకర్తలతో విస్తృతస్థాయి సమావేశం జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ కోరారు.. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు,తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ దేవినేని అవినాష్,పి.ఏ. సి మెంబెర్,వెస్ట్ ఇంచార్జ్ వేలంపల్లి శ్రీనివాసరావు,సెంట్రల్ ఇంచార్జ్ మల్లాది విష్ణు,ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్,తిరువూరు ఇంచార్జ్ స్వామి దాసు,జగ్గయ్యపేట ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఈనెల 28న తెలుగుదేశం పార్టీ కొండపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం!




టంగుటూరు రిపోర్టర్ వెంకటేశ్వర్లు - (శుభోదయం న్యూస్) :- ఈనెల 28వ తేదీ (సోమవారం) నాడు ఐఓసీ సమీపంలో గల రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య కార్యాలయ ఆవరణంలో తెలుగుదేశం పార్టీ కొండపి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు శనివారం పార్టీ శ్రేణులు ఒక ప్రకటనలో పేర్కొన్నాయి. ఈ విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిధులుగా రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరియు రాష్ట్ర మారీ టైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నట్లు తెలిపారు. కనుక కొండపి నియోజకవర్గంలోని అన్ని మండలాల సంబంధించిన తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు గ్రామ స్థాయి నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ విస్తృతస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ముఖ్యమంత్రి, కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రలను మర్యాదపూర్వకంగా కలిసిన ఎన్ఆర్ఐ ప్రసాద్





ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి కార్యాలయంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి నీ కనిగిరి అమరావతి టిడిపి పార్టీ కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలిపిన ఎన్ఆర్ఐ ప్రసాద్. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో విస్తృతంగా టిడిపి విజయం కొరకు ప్రచారం నిర్వహించిన ప్రసాదును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ వగ్గంపల్లికి చెందిన ఉప్పు గుండ్ల సురేష్ పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



పెద్ద దోర్నాల, రిపోర్టర్ - జి.జి.రెడ్డి, (శుభోదయం న్యూస్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు,యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్,రాష్ట్ర అధికార ప్రతినిధి,గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు శనివారం నాడు దోర్నాల పట్టణంలోని నటరాజ్ సెంటర్, అమ్మవారిశాల బజార్ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల టిడిపి నాయకులు ప్రారంభించారు. ప్రతి కుటుంబంలో 100 రూపాయల సభ్యత్వ నమోదు చేసుకోవాలని, ప్రమాద బీమాను 2లక్షల నుండి 5లక్షలకు పెంచడంతో పాటు వారి కుటుంబానికి విద్య, వైద్య సహాయాలను కూడా తెలుగుదేశం పార్టీ చూసుకుంటుందని బట్టు సుధాకర్ రెడ్డి తెలియజేశారు. పార్టీ శాశ్వత సభ్యత్వం కింద లక్ష రూపాయలతో శాశ్వత సభ్యుడితో పాటు మరిన్ని లాభాలను తెలుగుదేశం పార్టీ వారికి అందిస్తుందని మండల కన్వీనర్ యేర్వ మల్లికార్జున్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండలం కన్వీనర్ యేర్వ మల్లికార్జున్ రెడ్డి,టిఎన్ టియుసి బట్టు సుధాకర్ రెడ్డి,ఒంగోలు పార్లమెంట్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ సమ్మద్ భాష,దొడ్డా శేషాద్రి,చంటి,మౌలాలి, ఇస్మాయిల్, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్,గాలి తాతిరెడ్డి,రఫీ,కటికల దానం, మహమ్మద్ ఖాన్,భాష, తంగిరాల మధుసూదన్ రెడ్డి,చిన్న మౌలాలి,శ్రీను, క్లస్టర్, యూనిట్,బూత్ ఇంచార్జ్ లు,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## హరిప్రసాద్ ను కలిసిన కొండపి జనసేన నాయకులు



సింగరాయకొండ, రిపోర్టర్ పసుమర్తి - జాలయ్య (శుభోదయం న్యూస్): కొండేపి జనసేన నాయకులు ఎమ్మెల్సీ పిడుగు ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. గెలుపోటములలో జనసేన పార్టీలో కీలక పాత్ర పోషించిన ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గ పరిస్థితులను వివరించారు. ప్రధానంగా సింగరాయకొండ మండలంలో నెలకొన్న పార్టీ అంతర్గత వ్యవహారాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంలో జనసేన పార్టీ సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐనబత్తిన రాజేష్, పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో అపాయింట్మెంట్ కావాలని కోరగా!..దానికి ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు. ఈ సందర్భంలో జనసేన కొండేపి సమన్వయకర్త కనపర్తి మనోజ్ కుమార్, సింగరాయకొండ మండల అధ్యక్షులు ఐయినాబత్తిన రాజేష్, జరుగుమల్లి మండల అధ్యక్షులు గూడా శశిభూషణ్ ఉన్నారు.

# వై.పాలెం ఇలాకాలో ఆగని రేషన్ దందా
# రెండు రోజుల్లో 50 టన్నుల రేషన్ బియ్యం పెట్టి వేత


డీలర్ల నుండి కొనుగోలు చేసి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్న మాఫియా

మామూళ్లు తీసుకుంటూ గోడౌన్ నుంచి సరఫరా చేస్తున్న అధికారులు



ఎర్రగొండపాలెం ఇన్చార్జి కాకర్ల కోటయ్య, (శుభోదయం న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదల కడుపు ఆకలి తీర్చేందుకు ఉచితంగా ఇస్తున్న రేషన్ బియ్యం పెద్దలకు కడుపు నింపుతుంది ప్రతి నెలా పేదలకు అందాల్సిన బియ్యాన్ని అడ్డగోలుగా అక్రమ రవాణా జరుపుతూ పెద్దలకు వరంగా మారింది జిల్లాకు చివరి ప్రాంతమైన ఎర్రగొండపాలెం లో మూడు పువ్వులు ఆరు కాయలు అన్నట్లుగా రేషన్ బియ్యం వ్యాపారం జోరుగా సాగుతుంది ఎర్రగొండపాలెం కేంద్రంగా వందల టన్నుల రేషన్ బియ్యం నిత్యం డీలర్ ల నుంచి కొనుగోలు చేసి రాష్ట్ర సరిహద్దులు దాటిస్తున్నారు ఇందులో విశేషం ఏమిటంటే డీలర్లకు చేరాల్సిన బియ్యం బస్తాలను కొన్నింటిని ఎర్రగొండపాలెం లోని రేషన్ గౌడు నుంచి నేరుగా తరలించి సంచులు మార్పిడి చేసిఎగుమతి చేస్తున్నారు డీలర్లకు నేరుగా 18 రూపాయలు నిర్వాహకులు చెల్లిస్తు ఇతర జిల్లాలకు బియ్యం ని తెల్ల గోతాలు మార్చి 30 రూపాయలు విక్రయించి చి కోట్లు గడిస్తున్నారు అంతేకాక మార్కాపురం నంద్యాల ఆత్మకూరు వినుకొండ మాచర్ల బోల్లపల్లి పుల్లలచెరువు త్రిపురాంతకం తదితర ఏరియాల నుంచి ఆటోలు లారీల ద్వారా రేషన్ బియ్యాన్ని తీసుకొచ్చి రాత్రికి రాత్రి విక్రయిస్తున్నారు అయితే గత రెండు రోజులలో మార్కాపురం సబ్ కలెక్టర్ నిల్వలపై ఆరాధిసి శుక్రవారం రాత్రి ఎర్రగొండపాలెం సమీపంలో రేషన్ బియ్య%శీ% లారీని పట్టుకొని రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రెండు రోజులలో 50 టన్నుల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే పట్టించుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో పచ్చ జెండా ఊపి అక్రమ వ్యాపారానికి మద్దతు ఇవ్వడం విశేషం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎర్రగొండపాలెం లో జరుగుతున్న రేషన్ఆగడాలను అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

## భారతి సిమెంట్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



పెద్ద దోర్నాల, రిపోర్టర్– జి.జి.రెడ్డి, (శుభోదయం న్యూస్): పెద్ద దోర్నాల మండలంలోని స్థానిక శ్రీశైలం వెళ్లే రహదారిలో ఆంధ్ర ఫుడ్ కోర్ట్ పక్కన ఆపద్బంధు సర్వీస్ సొసైటీ మన ఆపద్బంధు బ్లడ్ సెంటర్ ఫౌండర్ మరియు ప్రభుత్వ వైద్యులు సాయి కిరణ్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.పెద్ద దోర్నాల లోని భారతి సిమెంట్ (జయ గోవర్ధన ట్రేడర్స్) తిరుమల రెడ్డి జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరాన్ని పెద్ద దోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు రిబ్బన్ కత్తిరించి లాంఛనంగా ప్రారంభించారు.ఈ క్రమంలో ప్రభుత్వ వైద్యులు సాయికిరణ్ రెడ్డి మాట్లాడుతూ రక్తదాన శిబిరాల వలన తమ చారిటీ ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింత స్త్రీలకు, క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు, ప్రాణ అపాయ స్థితిలో ఉన్నవారికి అత్యవసర సేవలు అందిస్తూ తమవంతుగా సహకరిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆరు నెలలకు ఒకసారి రక్తదానం చేసినట్లయితే మరింత ఆరోగ్యంగా ఉంటారన్నారు.ఈ రక్తదాన శిబిర నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.రక్తదాన శిబిరంలో పెద్ద దోర్నాల పరిసర ప్రాంత యువత ఎంతో ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు.రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ వైద్యులు సాయికిరణ్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపి రక్తదాతలకు సర్టిఫికెట్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకోటేశ్వరరావు, ఆపద్బంధు సర్వీసెస్ సొసైటీ,మన ఆపద్బంధు బ్లడ్ సెంటర్ నిర్వాహకులు, సాయి కిరణ్ రెడ్డి, తిరుమలరెడ్డి జగదీశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు,

## పంతగాని వెంకటేశ్వర్లుకు న్యాయ శాస్త్రములో డిగ్రీ పట్టా




సింగరాయకొండ రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్): ఒంగోలు పట్టణం ఇందిరా ప్రియదర్శిని న్యాయ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విశిష్ట అతిధి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ కె.జి.శంకర్ చేతులమీదుగా సింగరాయకొండ మండలము శానంపూడి గ్రామానికి చెందిన పంతగాని వెంకటేశ్వర్లు న్యాయ శాస్త్రములో డిగ్రీ పట్టా అందుకున్నారు.2018 వ సంవత్సరము నుండి ఒంగోలు జిల్లా కోర్ట్ జిల్లా న్యాయ సేవాదికార సంస్థలో న్యాయ సేవా సహాయకునిగా సేవలు అందిస్తూ,చిన్నతనం నుండే పేదరికం అనుభవించిన వెంకటేశ్వర్లు పలు సామాజిక పరమైన సేవా కార్యక్రమాలు చేస్తూ,కోవిడ్ సమయంలో తాను చేసిన సేవలకు ప్రస్తుత హైకోర్టు శాశ్విత న్యాయమూర్తి గౌరవ జస్టిస్. పి.జ్యోతిర్మయి మరియు అప్పటి హైకోర్టు న్యాయమూర్తి గౌరవ జస్టిస్ చెన్నంచెట్టి రాజు గారి చేతుల మీదుగా ఉత్తమ న్యాయ సేవా సహాయకునిగా మరియు పలువురు జిల్లా అధికారుల నుండి ప్రశంసలు అందుకున్నారు.ఈసందర్బంగా వెంకటేశ్వర్లు మాట్లాడుచూ న్యాయ సేవా సహాయకునిగా సేవలందిస్తున్న క్రమంలో న్యాయవాద వృత్తిపై మక్కువతో న్యాయ శాస్త్రంలో డిగ్రీ అభ్యశించానని,సీనియర్ న్యాయవాదుల సూచనలు సలహాలు మేరకు వయో వృద్ధులు, పిల్లలు, నిస్సహాయకుల పట్ల వకాల్తా పుచ్చుకుంటానని, ప్రజా ప్రయోజన వాజ్యంపై తమ వంతు సేవలందిస్తానని తెలియజేసారు.

## బుడమేరు వారియర్స్ కి ఘన సన్మానం




విజయవాడ, (శుభోదయం న్యూస్): విజయవాడ బుడమేరు వారియర్స్ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా బుడమేరు వారియర్స్ కి ఘన సన్మానం జరిగింది ముఖ్య అతిధులు నగర మేయర్ భాగ్యలక్ష్మి మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు గతంలో ఎన్నడూ లేని విధంగా బుడమేరు వాగు ప్రవహించడం ప్రజల ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆస్తి నష్టం జరిగినదని అలాంటి సమయంలో గౌరవ డాక్టరేట్ అవార్డు డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు బుడమేరు వరద బాధితుల కొరకు ఆహారం వాటర్ బాటిల్స్ పాల ప్యాకెట్లు దుస్తులు వరద తీవ్రత తగ్గేవరకు అందించిన డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు అనేక విశిష్ట సేవలో అందించి ఉన్నారని అందరికీ ఆదర్శంగా సహాయ సహకారాలు అందించారు అని డాక్టర్ శ్రావణ్ కుమార్ కొనియాడారు ఇలాంటి ఉన్నతమైన వ్యక్తులకు గౌరవించడం సన్మానించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు సన్మానం అనంతరం డాక్టర్ కొండి శెట్టి సురేష్ బాబు మాట్లాడుతూ పేద ప్రజలకు సహాయం అందించిన వరద బాధితులకు సహాయ సహకారాలు అందించిన మాకు గుర్తు పెట్టుకుని సన్మానించడం ఎంతో ఆనందదాయకం అని కొనియాడారు ఈ గౌరవ మర్యాదలు ఈ విశిష్ట సత్కారం డాక్టర్ శ్రావణ్ కుమార్ అందజేసి నందుకు ధన్యవాదములు తెలియజేస్తూ ఇలాంటి కార్యక్రమాలు ముందు ముందు ఎన్నో చేయాలని అందరికీ డాక్టర్ శ్రావణ్ కుమార్ ఆదర్శమని కొనియాడారు.

## ఈపురుపాలెం ఎస్ కే బామ్మ నాయుడు ఐటిఐ కళాశాలలో...
## ఐటిఐ కోర్స్ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికేట్ కాన్వకేషన్




చీరాల, (శుభోదయం న్యూస్): చీరాల నియోజకవర్గం ఈపురుపాలెం ఎస్ కే బామ్మ నాయుడు ఐటిఐ కళాశాల నందు ఐటిఐ కోర్స్ పూర్తిచేసిన విద్యార్థులకు సర్టిఫికేట్ కాన్వకేషన్ శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు, చీరాల మండల మాజీ ఎంపీపీ నాదెండ్ల కోటేశ్వరరావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు




మాట్లాడుతూ నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే భవిష్యత్తు అద్భుతంగా తీర్చిదిద్దుకోవచ్చని స్పష్టం చేశారు. వ్యక్తిత్వ వికాసానికి కావలసిన సూచనలు సలహాలు అందజేశారు. పలువురు పారిశ్రామికవేత్తలు సాధించిన విజయాలను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 60 మంది ఉత్తీర్ణులయ్యారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తార్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు, ఎస్ కే బామ్మ నాయుడు ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ అయిన ఎస్ ఏ సత్తార్, అధ్యాపకులు కె.వి శేషయ్య, శైలజ, జ్యోతి, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## రిసర్వే లోపాలు సవరించేందుకే గ్రామ సభలు



పుల్లలచెరువు, మండల రిపోర్టర్ – లక్ష్మణ్ (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా నిర్వహిస్తున్న రీసర్వే జరిగిన గ్రామాలలో సమస్యలపైన గ్రామ సభలు నిర్వహించుట.పుల్లలచెరువు మండలం లోని మానేపల్లి రెవెన్యూ గ్రామం నందు జరిగిన గ్రామ సభ లో ముఖ్య అతిధిగా మండల డిప్యూటీ సర్వేయర్ వి రాము నాయక్ పాల్గొని రైతులకి గ్రామ సభ యొక్క ముఖ్య ఉద్దేశన్ని వివరించి వారి వద్ద నుండి అర్జీలు స్వేకరించారు.అలానే మండలం డిప్యూటీ సర్వేయర్ మాట్లాడుతూ మీ యొక్క సమస్యలని నవంబర్ నెల చివరకి పూర్తి చేస్తామని మీ సమస్యలు పరిష్కరి స్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుల్లలాచెరువు లోని ప్రజా పరితినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో భాగంగా మండల డిప్యూటీ సర్వేయర్ వి రాము నాయక్ , గ్రామ రెవిన్యూ అధికారి కె.కృష్టయ్య , గ్రామ సర్వేయర్ లు క్రిస్టిపాటి బాల వెంకట నరసింహ చారి, బుడిగాపోగు రవి కుమార్, గుమ్మా రామ కృష్ణ మరియు బొల్లా నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్
## కమిటీ సభ్యులుగా బీచిగానిపల్లి సి.రామాంజినప్ప



శ్రీసత్యసాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ): శ్రీసత్య సాయి జిల్లా పరిగి మండల పరిధిలోని బీచిగానిపల్లి సి. రామాంజినప్ప జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎంపికయ్యారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా ఎస్సీ వెల్ఫేర్ మరియు ఎంప్లాయిమెంట్ అధికారి శివ రంగప్రసాద్ చేతుల మీదుగా ఉత్తర్వులు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రామాంజనప్ప మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నియమించినందుకు బీసీ సంక్షేమ చేనేత మరియు జౌళి శాఖ మంత్రి సవితమ్మ కి, జిల్లా కలెక్టర్ చేతన్ కి,డిఎస్సీ వెల్ఫేర్ ,బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు శివ రామకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బహుజన చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు హైకోర్టు అడ్వకేట్ శివరామకృష్ణ, గౌరవ సభ్యులు యంగ్ ఇండియా వెంకటేశులు, రొద్దం బాబు,చల్లపల్లి ఈశ్వర్, గోవిందప్ప, కుమ్మర నాగరాజు,లక్ష్మీనారాయణ, రవికుమార్ ఆంధ్రూస్, ఆటో లక్ష్మినాయక్, పైడేటి రామదాస్, నరేష్, అభినందనలు తెలిపారు.

## చిలకమ్ మధుసూదన్ రెడ్డిని కలిసిన మున్సిపల్ కమిషనర్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):ధర్మవరం మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రమోద్ కుమార్ జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి తమ సహాయ సహకారాలను అందించాలని వారు కోరారు. స్పందించిన చిలక మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి తాము పూర్తి దశలో సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

## లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని పొందిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.



నంద్యాల మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ టీడీపీ కేంద్ర కార్యాలయం లో పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి మొదటి సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగిందని అందులో భాగంగానే ఈరోజు నంద్యాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలియజేశారు.ఇందులో రూ.లక్ష రూపాయలు కట్టిన వారికి టీడీపీ నుండి శాశ్వత సభ్యత్వం అందిస్తుందని,ఈ నేపథ్యంలో నంద్యాల వ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు రికార్డు స్థాయిలో నిర్వహించాలని కోరారు .కేవలం రూ.100తో పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా రూ.5 లక్షలు అమలు కానుందని . గతంలో ప్రమాద బీమా రూ.2లక్షలు ఉండగా దాన్ని రూ.5లక్షలకు పెంచామన్నారు . సభ్యత్వం కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చనిపోయిన రోజే అంత్యక్రియలకు రూ.10,000 అందించబడుతుందని,వారి కుటుంబ సభ్యులకు విద్య, వైద్యం, ఉపాధి కోసం తెలుగుదేశం పార్టీ సాయం అందిస్తుందని తెలియజేశారు.మాజీ కౌన్సిలర్ వాకా శివశంకర్ యాదవ్ లక్ష రూపాయల సభ్యత్వాన్ని తీసుకోవడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు,మార్కెట్ సభ్యులు తులసి రెడ్డి , డాక్టర్ రవి కృష్ణ , వాకా వరప్రసాద్ మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## వరిలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకం పై రైతులకు శిక్షణా కార్యక్రమం



నంద్యాల మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల మండలం బిల్లాలాపురం గ్రామంలో వరిలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకంపై రైతులకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసిన మండల వ్యవసాయ అధికారి ప్రసాదరావు.ఈ శిక్షణా కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ బిళ్లలాపురం గ్రామంలో వరి పూత మరియు పాలు పోసుకునే దశలో ఉంది.అందువలన రైతులు అందరూ వరిలో కేలీలు గుర్తించి వాటిని తీసేసి నాణ్యమైన వరి విత్తనాలు ఉత్పత్తి చేయవచ్చని,అదేవిధంగా కోత సమయంలో మరియు ఆరబెట్టే సమయంలో కూడా ఇతర కేలీలు కలవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పడం జరిగింది.విశ్రాంత వ్యవసాయ శాస్త్రవేత్త రామారెడ్డి మాట్లాడుతూ వరిలో నాణ్యమైన వరి విత్తన ఉత్పత్తిలో జాగ్రత్తలు మరియు పలు సూచనలు మరియు వరిలో కెలీలను ఏవిధంగా గుర్తించాలో రైతులకు తెలియజేశారు. తదుపరి వరిలో ఈ దశలో వచ్చే పలు చీడ పురుగులు మరియు తెగుళ్ల నివారణ చర్యలు గురించి పలు సూచనలు ఇవ్వడం జరిగింది.

## కోటంచ స్వామిని దర్శించుకున్న అడిషనల్ కలెక్టర్ దంపతులు..




రేగొండ, మండలం రిపోర్టర్ – మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) : రేగొండ మండలంలోని కోడవటంచ సుప్రసిద్ధ శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాన్ని శనివారం ములుగు అడిషనల్ కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి సతీ సమేతంగా కుటుంబ సభ్యులకు ఆలయానికి రావడంతో ఆలయ సిబ్బంది అధికార లాంచనాలతో స్వాగతం పలికి స్వామి వారి ఆలయంలోకి ఘనంగా స్వాగతించారు. అనంతరం ఆలయంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం పూజారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వారి దర్శన కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంట మండల ఆర్ఐ జూపాక నరేష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ రాజు,ఆలయ చైర్మన్ ముల్కనూరు బిక్షపతి, ఆలయ సిబ్బంది గోరంట్ల శ్రావణ్, సొన్నాయిల సుధాకర్, నాగుల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతో మరొకరికి ప్రాణదానం : పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి ఆగస్టు26, (శుభోదయం న్యూస్) : మన జీవితంలో రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయాలని పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) సందర్భంగా గోదావరిఖని సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారి సహకారంతో గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ లో రక్తదానం శిభిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికిశిబిరాన్ని ముఖ్య అతిధిగా పోలీస్ కమిషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి హాజరై పోలీస్ అధికారులతో కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. అమరవీర జవానులను స్మరించుకుంటూ అక్టోబర్




21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా కమీషనరేట్ పరిధిలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని సూచించారు. సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోయ్యారని రక్తదానం ప్రాణదానంతో సమానమని, ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయవచ్చని అన్నారు.రక్తదానం ఇవ్వడానికి వాలంటరీగా వచ్చిన వారి అందరిని సీపీ అభినందనలు తెలిపారు. శిబిరంలో పోలీసులతో పాటు స్థానిక యువత 200 మంది పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేయడానికి రావడం ఎంతో అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు. సీపీ గారు రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను అందజేశారు.కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ రమేష్ గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, మంథని సిఐ రాజు, గోదావరిఖని సబ్ డివిజన్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థినీల ప్రతిభ



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో – శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) అక్టోబర్ 26: తెలంగాణ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల వరంగల్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ (బాలికలు) లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ కి చెందిన అల్లెంకి మహాలక్ష్మి (9వ) పడాల హాసిని (9వ) మరియు ఎ. లాస్య ప్రియ (8వ) లు పాల్గొని తమ ప్రతిభ చూపి ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కేవలం చదువు ఒక్కటే కాకుండా ఇలాగే ఆటల్లో కూడా ప్రతిభ చూపిస్తూ ముందు ముందు మరెన్నో పతకాలు సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు తద్వారా మన జిల్లా కు గొప్ప పేరు తీసుకొని రావాలని కోరి, వారికి ప్రశంసా పత్రాలు అందజేసి ప్రతిభ చూపిన విద్యార్థులను. కృషి చేసిన పి.ఇ.టి. స్రవంతి లను అభినందించారు. విద్యార్థుల లక్ష్య సాధన దిశలో గాయత్రి విద్యా సంస్థల యాజమాన్యం సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ ప్రిన్సిపాల్ విజయ్ పాల్గొన్నారు.

## చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సిబిఐటి)లో....

## "క్రాకింగ్ కాంప్లెక్స్ ప్రాబ్లమ్స్ ఆన్ డేటా స్ట్రక్చర్స్" హ్యాండ్-ఆన్ వర్క్ షాప్




హైదరాబాద్, (శుభోదయం న్యూస్): చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సిబిఐటి)లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిపార్ట్మెంట్, "క్రాకింగ్ కాంప్లెక్స్ ప్రాబ్లమ్స్ ఆన్ డేటా స్ట్రక్చర్స్" పేరుతో ఒక-రోజు హ్యాండ్-ఆన్ వర్క్షాప్ను నిర్వహించింది. ఈ వర్క్ షాప్ కు డిబిఎస్ బ్యాంక్లో మెషిన్ లెర్నింగ్ ఇంజనీర్ అయిన ప్రణాలి బోస్ను రిసోర్స్ పర్సన్. ఈ వర్క్షాప్ విద్యార్థులను సాంకేతిక ఇంటర్వ్యూల కోసం అవసరమైన నైపుణ్యాలను సన్నద్ధం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, సిబిఐటి ప్రిన్సిపల్ డాక్టర్ సి.వి. నరసింహులు ఈ కార్యక్రమానికి మద్దతునిస్తూ, "ఈ రకమైన వర్క్షాప్లు విద్యార్థులకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి, అకడమిక్ లెర్నింగ్ మరియు వాస్తవ-ప్రపంచ సమస్యల పరిష్కారానికి మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో సహాయపడతాయి" అని పేర్కొంటూ దాని ప్రాముఖ్యతను హైలైట్ చేశారు.అకడమిక్స్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణవేణి, టెక్నికల్ ఇంటర్వ్యూలలో డేటా స్ట్రక్చర్ల పాత్రను నొక్కిచెప్పారు, నేటి జాబ్ మార్కెట్లో విజయం సాధించడానికి దృఢమైన అవగాహన చాలా కీలకమని పేర్కొన్నారు. పరిశ్రమ సవాళ్లను ఎదుర్కొనేందుకు విద్యార్థులను మెరుగ్గా సిద్ధం చేసేందుకు ఐటీ శాఖ ఈ వర్క్షాప్ను నిర్వహించడం అభినందనీయమన్నారు. ఐటి విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. వేణు గోపాల చారి కూడా వర్క్షాప్ యొక్క ఔచిత్యాన్ని గురించి ప్రసంగించారు, ఇంటర్వ్యూలలో విజయం సాధించడానికి డేటా స్ట్రక్చర్లలో నైపుణ్యం అవసరమని నొక్కి చెప్పారు. ఈ వర్క్షాప్ విద్యార్థుల ఇంటర్వ్యూ సంసిద్ధతను గణనీయంగా పెంపొందిస్తుందని మరియు వారి ఉపాధిని పెంచుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.డాక్టర్ డి. జయరామ్ మరియు కిరణ్మయి పి సమన్వయంతో జరిగిన ఈ కార్యక్రమం ఆచరణాత్మక అంతర్దృష్టులను అందించింది, విద్యార్థులు వాస్తవ ప్రపంచ సమస్యలకు సైద్ధాంతిక భావనలను వర్తింపజేయడంలో సహాయపడింది.

# పశువులకు..టీకా



పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : గాంధారి పల్లి గ్రామంలో శనివారం పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా 86 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు ఇవ్వడం జరిగింది.టీకా యొక్క రోగ నిరోధక శక్తి సామర్థ్యాన్ని పరీక్షించే నిమిత్తం టీకా ఇవ్వడానికి ముందుగానే సీరం (రక్త నమూనా)ను సేకరించడం జరిగింది.ఈకార్యక్రమంలో పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాల సంగారెడ్డి సహాయ సంచాలకులు డాక్టర్ పవన్ కుమార్,మండల పశువైద్యాధికారి డాక్టర్ సౌమ్య రెడ్డి,జూనియర్ వెటర్నరీ అధికారి సతీష్ కుమార్,సిబ్బంది ఖాజా సలావుద్దీన్,శివాజీ సురేష్,భూపాల్,యాదయ్యబాలరాజ్,సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిలో సిసి రోడ్ల నిర్మాణానికి స్థలాన్ని పరిశీ లించిన మున్సిపల్ చైర్మన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య, (శుభోదయం న్యూస్ ): -ఎల్లారెడ్డి పట్టణంలోని ఎనిమిది తొమ్మిది పదవ వార్డుల పరిధిలో సిసి రోడ్ల ఏర్పాటుకు సంబంధించిన స్థలాన్ని మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ పరిశీలించారు. పట్టణంలోని ఎనిమిదవ తొమ్మిదవ పదవ వార్డులలో వేయాల్సిన సిసి రోడ్ల కు సంబంధించి స్థలాన్ని ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశాల మేరకు వార్డులలో సిసి రోడ్లు వేయనున్నట్లు చైర్మన్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈ వినోద్, కాంగ్రెస్ నాయకులు నునుగొండ శ్రీనివాస్, గాదే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఉదిత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో.....

# ఉచితంగా విద్యార్థులకు బ్యాగ్స్, బుక్స్ ట్రైనింగ్ లెర్నర్ కిట్ పంపిణీ






యాదాద్రి భువనగిరి జిల్లా, (శుభోదయం న్యూస్): భువనగిరి పట్టణంలో ఉదిత వొకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ మరియు బిఓఎస్ సిహెచ్ స్కిల్ ఇండియా బ్రిడ్జి సెంటర్ బెంగళూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి నైపుణ్య శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కె.ధనుంజనేయులు మరియు ఉదిత స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ.పాశం.అలివేలు జనార్దన్ అద్యక్షతన ఏ నైపుణ్య శిక్షణ ప్రాముఖ్యతపై అవగాహన వర్క్ షాప్ కార్యక్రమంఏ ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉదిత వొకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ సెంటర్ లో కంప్యూటర్స్, ఆటోమోటివ్,రిటైల్, సాఫ్ట్ స్కిల్స్ ,కమ్యూనికేషన్ స్కిల్స్, జాబ్ స్కిల్స్ పలు రకాల కోర్సులలో శిక్షణ పొందుతున్న విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యువజన మరియు క్రీడల అధికారి కె. ధనుంజనేయులు గారు మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా తను చదువుకున్న చదువుతోపాటు నైపుణ్య శిక్షణ లో,అడ్వాన్స్ టెక్నాలజీ కోర్స్ లు ఆటోమోటివ్,కంప్యూటర్, నర్సింగ్ ట్రైనింగ్ మరియు సాఫ్ట్ స్కిల్స్ పై మరియు ఇతర కోర్సులలో శిక్షణ పొందాలని, మరియు గ్రామీణ పట్టణ పరిసర ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు మరియు మహిళలకు ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న ఉదిత స్వచ్ఛంద సేవ సంస్థ వాలను అభినందించారు.అలాగే ఉదిత ఇండస్ట్రియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ చేగూరి.రమణ వాసు మాట్లాడుతూ మా దగ్గర శిక్షణా పొందాలనుకునే వారు ఉదిత వొకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ బ్రిడ్జి ట్రైనింగ్ సెంటర్ను సంప్రదించాలని తెలిపారు.అలాగే శిక్షణ పొందుతున్న యువతీలకు ఉచితంగా బుక్స్ మరియు బ్యాగ్స్, యూనిఫామ్ అండ్ లెర్నర్ కిట్ పంపిణీ చేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉదిత స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి పాశం.అలివేలు జనార్దన్ గారు మరియు ట్రైనింగ్ టీచర్స్ నవీన్ సురేంద్ర, లక్ష్మి,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




## ప్రొఫెసర్ జి ఎన్ సాయి బాబా సంస్మరణ సభ

## పోస్టర్ ఆవిష్కరించిన పౌరహక్కుల సంగం నాయకులు




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో – శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) అక్టోబర్ 26: ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్. గుమ్మడి కొమురయ్య లు మాట్లాడుతూ సాయి బాబాను ప్రభుత్వమే హత్య చేసిందని. 90% వైకల్యం. పక్షవాతం ఇతర 19 రకాల వ్యాధులతో బాధపడుతున్న మందులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు దళితుల పక్షాన.పీడిత ప్రజల పక్షాన.ఆదివాసీలపై ప్రభుత్వాల దమనకాండకు ఆపరేషన్ గ్రీన్ హంట్ కు వ్యతిరేకంగా మాట్లాడినందుకు ప్రభుత్వం కక్ష కట్టిందని అన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు కార్పొరేటికరణకు వ్యతిరేకంగా అంతర్జాతీయ హక్కుల సంఘం అమ్ నెస్టి ఇంటర్నేషనల్ మొదలు ఐక్యరాజ్య సమితి వరకు అన్నో సభలు. సమావేశాలు నిర్వహించడం మూలంగానే సహించలేని ప్రభుత్వం అక్రమ ఉప కేసు మోపి జైల్లో నిర్బంధించిదని అన్నారుసాయి బాబ కూతురు ప్రధాన వక్త గా ఉండే ఈ సంస్మరణ సభకు ప్రజలు ప్రజస్వామిక వాదులు మేధావులు. విద్యార్థులు రైతులు. రైతు కూలీలు మహిళా. యువజన శ్రామిక వర్గ ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలనీ కోరారు తేదీ:27.10.2024ఆదివారం స్థలం ప్రెస్ క్లబ్ కరీంనగర్ సమయం సాయంత్రం. 4 గంటల నుండి 8.గంటల వరకు కొనసాగుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మాధన కుమారస్వామి.పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు. శ్రీపతి రాజగోపాల్ పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు నారా వినోద్ పౌరహక్కుల సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు బండారి రాజలింగు విప్లవ రచయితల సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ బాలసాని రాజయ్య తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్. గుమ్మడి కొమురయ్య తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కో కన్వీనర్. గాండ్ల మల్లేశంతెలంగాణ సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు పోగుల శేఖర్ ప్రజా సంఘాల నాయకులు పులిపాక రవీందర్. కొంతం రాజు. కొత్తూరీ రవీందర్ బూపెల్లి సుధాకర్. బండి శంకర్ గౌడ్.గూల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి జంగమ సర్వసభ్య సమావేశం




కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య( శుభోదయం న్యూస్):- ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లో ఆదివారం ఉదయం.11 గంటలకు బిందర్ ఫంక్షన్ హాల్ ఎల్లారెడ్డి యందు జిల్లా స్థాయి జంగమ సర్వసభ్య సమావేశం కలదు.ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ అధ్యక్షుడు, జంగమ సమాజ కుటుంబ సభ్యులు అందరూ,కార్యవర్గ సభ్యులు,సమాజ పెద్దలు, యువకులు,మహిళలు అందరు కూడా పాల్గొనాల్సిందిగా మనవి చేయుచున్నాము. మండల,జిల్లా,రాష్ట్ర టాపర్,పదవ తరగతి, ఇంటర్,డిగ్రీ,టాప్ ర్యాంక్ వచ్చిన విద్యార్థులకు మరియు త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం కలదు.ఈ మధ్యనే ప్రభుత్వ పరంగా ఉద్యోగం వచ్చినవారికి సన్మాన కార్యక్రమం కలదు.ఇట్టి కార్యక్రమానికి అందరూ సకాలంలో హాజరై సభను విజయవంతం చేయగలరని మనవి చేయుచున్నాము.

# అక్రమంగా తుపాకీ కలిగివున్న కేసులో వ్యక్తి రిమాండ్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్) :-ఎల్లారెడ్డి మండలం వెల్లుట్లపేట గ్రామానికి చెందిన రాణా ప్రతాప్ సింగ్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతి లేకుండా తన వద్ద ప్రమాదకరమైన నాటు తుపాకీని పెట్టుకొని కోతులను, పందులను ప్రాలదోలడానికి, వేటాడడానికి వాడుతున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు ఫారెస్ట్ అధికారులు అతని ఇంట్లో సోదా చేసి నాటు తుపాకీని స్వాధీన పరచుకుని, స్థానిక ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ నందు ఫారెస్ట్ అధికారులు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేసి రణ ప్రతాప్ సింగ్ విచారించి ఈరోజు బాన్సువాడ కోర్టు నందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ గారి ఉత్తర్వుల మేరకు రిమాండ్ కు తరలించినారని ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపినారు.

# కాకర్స్& టపాసులు అమ్మే షాపు యజమానులకు ఎస్సై మహేష్ విజ్ఞప్తి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి పోచయ్య (శుభోదయం న్యూస్ ): ఎల్లారెడ్డి మండలంలో టపాసుల

షాపులను ఏర్పాటు చేయు వారందరూ ఖచ్చితంగా పర్మిషన్ తీసుకోవాలి. అట్టి షాపులను కచ్చితంగా జనావాసాలకు దూరంగా, బహిరంగ ప్రదేశాలలో షాపులను ఏర్పాటు చేయాలి. షాపుకు, షాపుకు మధ్య దూరం ఉండే విధంగా ఏర్పాటు చేయాలి. ఏదైనా ఫైర్ కు సంబంధించిన సంఘటన జరిగితే వాటిని నివారించడానికి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. మంటలను ఆర్పటానికి వాటరు, ఫైర్ ఎగ్జిక్యూసర్ మరియు ఇసుక, అందుబాటులో ఉంచుకోవాలి. ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే అట్టి షాపు యజమాని పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది.ఎలాంటి పర్మిషన్ లేకుండా, సరియైన జాగ్రత్తలు తీసుకోకుండా, ఎవరైనా టపాసుల షాపులను నిర్వహించినట్లయితే వారి పైన సరైన చర్యలు తీసుకోబడును. అని ఎస్ఐ మహేష్ తెలిపారు.

## టిడిపి సభ్యత్వ నమోదును ప్రారంభించిన మంత్రి భర్త వెంకటేశ్వరరావు



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో పోతులయ్య (శుభోదయం న్యూస్): శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం కేంద్రం పెనుకొండ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో రాష్ట్ర మంత్రి సవితమ్మ సూచనలు మేరకు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంత్రి భర్త వెంకటేశ్వరరావు . ప్రారంభించారు తెదేపా నాయకులు మొదటగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి టీడీపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వరరావు,టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, రూరల్ మండల కన్వీనర్ సిద్దయ్య, సీనియర్ నాయకులు కేశవయ్య ,లక్ష్మీనారాయణ రెడ్డి ,ఆర్ మంజునాథ్, త్రివేంద్ర, మద్దిలేటి , శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు, ఈ సందర్భంగా టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ దేశంలో కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ ఒక తెలుగుదేశం పార్టీ మాత్రమే ,టిడిపిలో సభ్యత్వం అంటే వారి జీవితానికి ఒక భరోసా ,మన టిడిపి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల తర్వాత పార్టీ మనకు ఇచ్చిన బాధ్యత అని తెలిపారు. నియోజకవర్గంలో సభ్యత్వ నమోదులో ముందు వరసలో ఉండేలా చూడవలసిన బాధ్యత మనందరి పైన ఉంది ,సభ్యత్వ నమోదు ఎందుకు చేయాలి? దాని వలన ప్రయోజనం ఏంటి అనే అంశాల గురించి మనం ఒకసారి పరిశీలిస్తే తెలుగుదేశం పార్టీలో ఒక కార్యకర్తగా ఉంటే సమాజంలో గౌరవం మాత్రమే కాదు ,వారికి వ్యక్తిగతంగా ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి, ప్రజల కోసం పనిచేసే పార్టీలో ఉన్నామనే గర్వం మనకు ఎప్పటికీ ఉంటుంది ,పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని కోరుచున్నాము,మన పార్టీ సానుభూతిపరులుగా ఉన్న వారిని కూడా సభ్యత్వం తీసుకొనేలా మన నాయకులు కార్యకర్తలు చొరవ తీసుకోవాలని కోరుచున్నాము,భవిష్యత్తులో ఏవైనా నామినేటెడ్ పోస్టులు కావాలన్నా,స్థానిక సంస్థల్లో అవకాశం ఇవ్వాలన్నా ,పార్టీ పదవుల్లో అవకాశం కావాలన్నా, సభ్యత్వ నమోదు కచ్చితంగా చేసుకోవాలి,ఈ సభ్యత్వం కు ఒక 100రూపాయలు కట్టి సభ్యత్వం తీసుకుంటే ఐదు లక్షలు వరకు ప్రమాద బీమా ఉంటుందని తెలిపారు,గతంలో రెండు లక్షల రూపాయలు ఉన్నదానిని ఇప్పుడు ఐదు లక్షల వరకు పెంచడం జరిగింది,కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే వారి పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్యాభ్యాసము అందించే బాధ్యత టిడిపి తీసుకోవడం జరుగుతుంది, కార్యకర్తల సంక్షేమం కోసం ఇలా ఎన్నో కార్యక్రమాలు మన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తీసుకొచ్చారు ,ఎన్నికలకు ముందు మనము ఎన్డీఏ గెలపే లక్ష్యంగా పనిచేయడం జరిగింది ,ఇప్పుడు నాలుగు నెలల తర్వాత పార్టీ మనకు ఈ బాధ్యత ఇవ్వడం జరిగింది. అందుకుగాను మనకు ఇచ్చిన ఈ బాధ్యత లో భాగంగా పెనుగొండను సభ్యత్వ నమోదు చేపట్టడం జరిగిందన్నారు.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి
## అధికారులతో ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):పట్టణంలోని శ్రీదేవి థియేటర్, గాంధీనగర్ ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. శనివారం ఆయన మున్సిపల్ అధికారులతో కలసి ధర్మవరం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. ముందుగా గాంధీనగర్ లోని కబరస్థాన్ లో వర్షపునీరు భారీ స్థాయిలో ఉండటాన్ని శ్రీరామ్ పరిశీలించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారించాలన్నారు. వర్షం వచ్చిన ప్రతి సారి ఇలాంటి సమస్యే వస్తోందని పలువురు మైనార్టీలు అన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం ఏంటన్నదానిపై ఆలోచించాలని అన్నారు. మరోవైపు శ్రీదేవి థియేటర్, గాంధీనగర్ లో ఉన్న డ్రైనేజీలను శ్రీరామ్ పరిశీలించారు. చిన్న వర్షం కురిసినా.. మోకాలి లోతులో నీరు చేరుతోందని స్థానికులు అన్నారు. కనీసం మనుషులు నడిచే వెళ్లే అవకాశం కూడా ఉండదన్నారు. డ్రైనేజీలోని మట్టి, చెత్తా చెదారం రోడ్లపై అలాగే ఉండిపోతోందన్నారు. ఈ సమస్యకు పరిష్కారం ఏంటన్నది మున్సిపల్ అధికారులతో చర్చించారు. శ్రీదేవి థియేటర్ ప్రాంతం దిగువ ప్రాంతంలో ఉండటం, అలాగే డ్రైనేజీలు కుచించుకపోవడం వంటి దీనికి ప్రధాన కారణాలుగా గుర్తించారు. ఈసమస్యకు శాశ్వత పరిష్కారం ఏంటన్నది అధికారులు గుర్తించాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. మరోవైపు ఇటీవల ధర్మవరం సీఐ నాగేంద్ర ప్రసాద్ తల్లి హత్యకు గురైన నేపథ్యంలో ఆయన్ని శ్రీరామ్ పరామర్శించారు. ఈ సంఘటన తనకు చాలా బాధ కల్గించిందని.. నమ్మిన వారే ఇలా చేయడం దుర్మార్గం అన్నారు. ఈ ఘటన నుంచి త్వరగా కోలుకుని.. తిరిగి విధుల్లో కావాలని శ్రీరామ్ సీఐతో అన్నారు.

## పాండురంగ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి టెండర్ ఆమోదం
## మంత్రి అభ్యర్థనను ఆమోదించి నిధులు విడుదల చేసిన దేవదాయ శాఖ



ధర్మవరం, నియోజకవర్గం ఇంచార్జ్ గోవర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్):పట్టణంలోని పాండురంగ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి టెండర్ ఆమోదించబడింది. పట్టణంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన పాండురంగ స్వామి ఆలయ పునర్నిర్మానం కోసం నిధులు మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ దేవాదాయ శాఖకు లేఖ రాశారు. సంబంధిత శాఖ వారు మంత్రి లేఖకు స్పందిస్తూ టెండర్లను ఆహ్వానించగా అనంతపురం కు చెందిన ప్రభాకర్ రెడ్డి అనే కాంట్రాక్టర్ కు రూ. 1,05,32,880.92 కు ఆలయ పునర్నిర్మానానికి సంబంధించిన టెండర్ దక్కింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను దేవాదాయ శాఖ చీఫ్ ఇంజనీరు విడుదల చేశారు. ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని పాండురంగ స్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ చొరవచూపి నిధులు విడుదల చేయించడం పట్ల ధర్మవరం పట్టణ ప్రజలు మంత్రికు కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంపై
## తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ బి కే పార్థసారథి



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : శింగనమల మండలం నాయనపల్లి క్రాస్ వద్ద శనివారం కారు లారీ ఢీకొన్న సంఘటనలో ఇస్కాన్ కు చెందిన ఆరుగురు అక్కడికక్కడే మృతి చెందడం చాలా బాధకరమని హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి ఓ ప్రకటనలో తెలియజేశారు. దైవ బోధనకు వెళ్ళి తిరిగి వస్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరగడం చాలా బాధకరమని తెలియజేశారు. వారి మృతిపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి పవిత్రమైన ఆత్మలకు శాంతి చేకూర్చాలని ఆ శ్రీకృష్ణ పరమాత్ముడిని వేడుకుంటున్నట్లు తెలిపారు. మృతుల బంధువులకు తమ ప్రగాఢ సానుభూతినీ వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు దేవుడు మనో ధైర్యాన్ని అందించాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

## కష్టపడి పనిచేసే కార్యకర్తలకే పెద్ద పీట......



నంద్యాల మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): ఉమ్మడి కర్నూలు జిల్లాలోని కర్నూలు నంద్యాల జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి,కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా, నగర, మండల, గ్రామ స్థాయి పార్టీ అనుబంధ సంఘాల కమిటీల గురించి కాటసాని రాంభూపాల్ రెడ్డి స్వగృహం నందు ఉమ్మడి కర్నూలు జిల్లా రీజినల్ కో - ఆర్డినేటర్ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా సమీక్ష సమావేశంనకు హాజరు అయ్యారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి కర్నూలు జిల్లాల శాసనసభ్యులు, మాజీ శాసనసభ్యులు, జిల్లా పరిషత్ చైర్మన్, పార్లమెంటు ఇంచార్జ్ లు, సమన్వయకర్తలు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి పూల బొకె ను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బనగానపల్లె నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాల గురించి బనగానపల్లె మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డితో ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం పార్టీ కోసం అహర్నిశలు పనిచేసే కార్యకర్తలకు పెద్దపీట వేయడానికే జిల్లా స్థాయి, నగర, మండల, గ్రామస్థాయి పార్టీ అనుబంధ విభాగాల కమిటీలను ఏర్పాటు గురించి ఈరోజు సమావేశం కావడం జరిగిందని తెలిపారు.

## 12 నెలల్లో నిఫ్టీ 27,867కు చేరొచ్చు
## పిఎల్ కాపిటల్ అంచనా



ముంబయి : వచ్చే నెలల్లో ఎన్ఎస్ఇ నిఫ్టీ 27,867 స్థాయికి చేరొచ్చని పిఎల్ కాపిటల్ ప్రభుదాస్ లీలాధర్ అంచనా వేసింది. రాబోయే పండుగ, వివాహ సీజన్‌లలో మార్కెట్, స్ట్రీట్ అంచనాలు ఇప్పటికే బలమైన డిమాండ్‌ను పుంజుకున్నాయని అయితే డిమాండ్‌లో ఏదైనా నిరాశ ఉంటే ఇపిఎస్ అంచనాలు మరింత దిగజారడానికి దారితీయవచ్చని పిఎల్ క్యాపిటల్ పేర్కొంది.

## ఐసిఐసిఐ బ్యాంక్‌కు రూ.11,746 కోట్ల లాభాలు

ముంబయి : దేశంలోనే రెండో అతిపెద్ద ప్రయివేటు రంగ విత్త సంస్థ ఐసిఐసిఐ బ్యాంక్ 2024-25 సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 14.5 శాతం వృద్ధితో రూ.11,746 కోట్ల నికర లాభాలు ప్రకటించింది.వడ్డీయేతర ఆదాయం, ఫీజుల ఆదాయం, ట్రెజరీలో పెరుగుదల మెరుగైన లాభాలకు దారి తీశాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో 10,261 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.34,920 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూ2లో 16.8 శాతం లేదా రూ.5,616.99 కోట్లు పెరిగి రూ.40,537.38 కోట్లకు చేరింది. పెట్టుబడులపై ఆదాయం 18.38 శాతం వృద్ధితో రూ.8,311.33 కోట్లుగా నమోదయ్యింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 1.97 శాతానికి తగ్గాయి. గతేడాది ఇదే సమయం నాటికి 2.15 శాతం స్థూల నిరర్థక ఆస్తులు చోటు చేసుకున్నాయి. నికర ఎన్‌పిఎలు 0.43 శాతం నుంచి 0.42 శాతానికి తగ్గాయి.

## పిజ్జా హట్‌తో ఐటిసి భాగస్వామ్యం

హైదరాబాద్: ఆహార పరిశ్రమలో దిగ్గజాలు, పిజ్జా హట్, ఐటిసి కీలక భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా పిజ్జా హట్ తమ మెనూలో అత్యధికంగా అమ్ముడవుతున్న సన్‌ఫీస్ట్ పానీయాలు డార్క్ ఫాంటసీ మిల్క్‌షేక్, మ్యాంగోస్మూతీని జోడించనున్నట్లు పేర్కొంది.నాణ్యత ఆవిష్కరణలపై భాగస్వామ్య దృష్టితో, ఈ భాగస్వామ్యం అన్ని విభాగాలలో మారుతున్న వినియోగదారుల అభిరుచులకు తగినట్లుగా మెరుగైన అనుభవాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుందని ఐటిసి ఫుడ్స్ డైరీ అండ్ బెవరేజెస్ హెడ్ వివేక్ కూక్కల్, పిజ్జా హట్ డైరెక్టర్ రోహన్ పెవేకర్ తెలిపారు.

## దీపావళి నాడు వాయు
## కాలుష్యంపై ఎలాంటి జాగ్రత్తలు వహించాలి..?



దీపాల పండుగ దీపావళి సమీపిస్తోంది. కోట్లాది మంది భారతీయులు ఈ పండుగను మెరిసే దీపకాంతులతో వెలుగులతో ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు.దీపావళి పండుగ మనకు ఆనందాన్ని, ఐక్యతా అనుభూతిని కలిగిస్తుంది. దీపావళి సందర్భంగా చాలా బాణాసంచా కాల్చుతారు. అయితే ఈ సందర్భంగా వాయు కాలుష్య స్థాయి కూడా గణనీయంగా పెరుగుతుంది. ఈ క్రమంలో.. దీపావళి సమయంలో వాయు కాలుష్యం కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు పెరుగుతాయి. కాలుష్యాన్ని నివారించడానికి మీరు కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి.దీపావళి నాడు కాలుష్యాన్ని నివారించడం ఎలా..?దీపావళి సందర్భంగా పటాకులు కాల్చడం వల్ల వాయు కాలుష్యం స్థాయి పెరుగుతుంది. దీన్ని నివారించడానికి.. మీరు మాస్క్ ఉపయోగించాలి. ముఖ్యమైన పని అయితేనే ఇంటి నుండి బయటకు వెళ్లాలి.

### ఇంట్లో ఎయిర్ ప్యూరిఫైయర్ ఉపయోగించండి:

వాయు కాలుష్యం ఇంట్లోని గాలిపై కూడా ప్రభావం చూపుతుంది. ఇంటి లోపల మంచి గాలి నాణ్యతను నిర్వహించడానికి మీరు ఎయిర్ ప్యూరిఫైయర్‌ను ఉపయోగించండి. దీని ఉపయోగం ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరుస్తుంది.

### ఇంటి కిటికీలు, తలుపులు మూసి ఉంచాలి:

ఇంట్లో వెంటిలేషన్ చాలా ముఖ్యం. అయితే.. వాయు కాలుష్యం ఎక్కువగా ఉంటే, ఇంటి కిటికీలు మరియు తలుపులు మూసి ఉంచండి. దీని వల్ల బయటి కాలుష్యం ఇంట్లోకి ప్రవేశించకుండా ఇంటి లోపల గాలి బాగానే ఉంటుంది.

### మిమ్మల్ని మీరు హైడ్రేటెడ్‌గా ఉంచుకోండి:

దీపావళి సందర్భంగా అధిక స్థాయి కాలుష్యం కారణంగా శ్వాస తీసుకోవడంలో సమస్యలు తలెత్తుతాయి. అటువంటి పరిస్థితిలో.. మీరు పుష్కలంగా నీరు త్రాగాలి. దీంతో.. మీ శరీరం నుండి విషాన్ని తొలగిస్తుంది. తద్వారా మీ శ్వాస వ్యవస్థ సరిగ్గా పనిచేస్తుంది. నీరు త్రాగడం మీ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుతుంది.

### రోగనిరోధక శక్తిని జాగ్రత్తగా చూసుకోండి:

కాలుష్యం యొక్క ప్రభావాలను నివారించడానికి.. మీ రోగనిరోధక శక్తిపై ప్రత్యేక శ్రద్ధ వహించండి. అటువంటి పరిస్థితిలో.. మీరు అల్లం, పసుపు, తేనె, సిట్రస్ పండ్లను తినాలి. వాటిలో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి.. ఇవి మన శరీరంలో రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి

## ఇంత ఆర్థిక మాంద్యంలోనూ
## సత్య నాదెళ్ల శాలరీ ఎంత పెరిగిందో తెలుసా?




2024: మైక్రోసాఫ్ట్ సంస్థ చైర్మన్, సీఈఓ సత్య నాదెళ్ల పారితోషికం ఎంతో తెలిస్తే ఎవరైనా సరే అవాక్కవ్వాల్సిందే. ఆయనకు ఈ 2024 ఏడాదికిగాను 79.106 మిలియన్ డాలర్ల పారితోషికం అందిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ సంస్థ తాజాగా అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్‌కి ఇచ్చిన నివేదికలో వెల్లడించింది.అంటే భారతీయ కరెన్సీలో అక్షరాల 665.15 కోట్ల రూపాయలన్నమాట. గతేడాది సత్య నాదెళ్ల ఎత్తిన వేతనంతో పోలిస్తే ఇది 63 శాతం ఇంక్రిమెంట్ అవుతుంది.సత్య నాదెళ్ల 2014 లో మైక్రోసాఫ్ట్ సంస్థ సీఈఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ పదేళ్లలో ఆయన డ్రా చేస్తోన్న అత్యధిక మొత్తం ఇదే. ఆశ్చర్యం ఏంటంటే.. సత్య నాదెళ్ల అందుకుంటున్న పారితోషికంలో 2.5 మిలియన్ డాలర్లు మాత్రమే ఆయన శాలరీ. మిగతాదాంట్లో అధిక భాగం కంపెనీ పర్ఫార్మెన్స్ పెంచడంలో కీలకంగా పనిచేసే ఉద్యోగులకు ఇచ్చే స్టాక్ అవార్డ్స్ ఉన్నాయి. ఈ ఏడాది మైక్రోసాఫ్ట్ సంస్థ సైతం పలు సైబర్ సెక్యూరిటీ సవాళ్లు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే తన పారితోషికాన్ని కొంతమేరకు తగ్గించాల్సిందిగా సత్య నాదెళ్ల సంస్థను కోరారు. కానీ కంపెనీ మాత్రం ఆయనకు ఇచ్చే వేతనంలో ఎలాంటి కోతలు విధించకపోగా అదనంగా 63 శాతం వేతనం పెంచింది.2024 లో సత్య నాదెళ్ల సాధించిన విజయాలను కూడా మైక్రోసాఫ్ట్ కంపెనీ వెల్లడించింది. కోపైలట్, కోపైలట్ ప్లస్, కోపైలట్ స్టాక్‌లో సత్య నాదెళ్ల తీసుకొచ్చిన ఇన్నోవేషన్ ని కంపెనీ ప్రశంసించింది. అలాగే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విషయంలో ఆయన నేతృత్వంలో కంపెనీ సాధించిన విజయాలను కూడా ప్రస్తావించారు.2022 లో మైక్రోసాఫ్ట్ యాక్టివిజన్ బ్లిజార్డ్ అనే గేమింగ్ కంపెనీని కొనుగోలు చేసింది. ఆ గేమింగ్ కంపెనీ అభివృద్ధిలోనూ సత్య నాదెళ్ల పాత్ర కీలకం అని మైక్రోసాఫ్ట్ స్పష్టంచేసింది. అక్టోబర్ 24న మైక్రోసాఫ్ట్ సంస్థ యూఎస్ స్టాక్ ఎక్స్చేంజ్‌కు ఫైల్ చేసిన నివేదికల ద్వారా సత్య నాదెళ్లకు సంబంధించిన ఈ వివరాలు వెల్లడయ్యాయి.

## గొర్రెల కాపరిపై ఎలుగుబంటి దాడి



నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం ఉడిమిళ్ల గ్రామ సమీపంలో ఓ ఎలుగుబంటి కలకలం సృష్టించింది. కాళ్లమర్రి అడవిలో గొర్రెలను మేపుతున్న ఓ కాపరిపై ఎలుగుబంటి దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది.బాధిత కుటుంబీకుల కథనం మేరకు.. నల్లగొండ జిల్లా కాసరాజుపల్లి గ్రామానికి చెందిన అంజయ్య కొన్ని రోజులుగా నల్లమల అటవీ ప్రాంతంలోకి మేత కోసం గొర్రెల మందను తీసుకొచ్చాడు. రోజువారీగానే శనివారం ఉదయం గొర్రెలను మేపుతున్న క్రమంలో ఎలుగుబంటి ఒక్కసారిగా అంజయ్యపై దాడి చేయగా.. తల, ముఖంపై తీవ్రగాయాలయ్యాయి. గమనించిన చుట్టుపక్కలవారు అంబులెన్స్‌లో అచ్చంపేట దవాఖానకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

## డీజీపీ కుమార్తె వివాహం..
## వధూవరులను ఆశీర్వదించిన మంత్రులు



ఆంధ్రప్రదేశ్ డీజీపీ ద్వారకా తిరుమలరావు కుమార్తె వివాహంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత పాల్గొన్నారు.శనివారం హైదరాబాద్ లోని సిటాడెల్ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం జరిగిన ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులు గాయత్రి సొనాక్షి, రుత్విక్ సాయిని మంత్రి సవిత ఆశీర్వదించారు. వివాహా వేడుకకు హాజరైన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మంత్రి సవిత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, రాష్ట్ర మంత్రులు వంగలపూడి అనిత, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, కొలుసు పార్థసారథి, పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, పలు శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన
## పాకిస్తాన్.. ఆగ్రహం వ్యక్తం చేసిన భారత్..




దాయాది దేశం పాకిస్తాన్ మరోసారి ఐక్యరాజ్యసమితి వేదికగా "కాశ్మీర్" అంశాన్ని లేవనెత్తింది. దీనిపై భారత్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళలు, శాంతిభద్రతలపై భద్రతా మండలి సమావేశంలో పాకిస్తాన్ చేసిన వ్యాఖ్యల్ని "రెచ్చగొట్టేవి", "రాజకీయ ప్రచారం" అని భారత్ తప్పుపట్టింది. పాకిస్తాన్‌లోని హిందువులు, సిక్కులు, క్రిస్టియన్లు మైనారిటీ వర్గాలకు చెందిన మహిళల పరిస్థితి దయనీయంగా ఉందని చెప్పింది."తప్పుడు సమాచారం, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, ఒక వ్యూహం ఆధారంగా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడటం జుగుప్సాకరమైనవి అయినప్పటికీ, పూర్తిగా వీటిని ఊహించవే" అని పాక్ వ్యాక్యలపై యూఎన్‌లో భారత శాశ్వత ప్రతినిధి పి హరీష్ శుక్రవారం యూఎన్ఎస్సీలో అన్నారు. ప్రపంచంలో మారుతున్న పరిస్థితుల్లో శాంతిని నెలకొల్పడమే అనే అంశంపై యూఎస్ఎస్సీ డిబేట్ సందర్భంగా భారత్ ఈ ప్రకటన చేసింది.చర్చల్లో కాశ్మీర్ అంశాన్ని పాకిస్తాన్ లేవనెత్తడంపై భారత్ తీవ్రంగా స్పందించింది. ముఖ్యమైన వార్షిక చర్యలో ఇలాంటి రాజకీయ ప్రచారం చేయడం పూర్తిగా తప్పని చెప్పింది. పాకిస్తాన్లో మైనారిటీ వర్గాలకు చెందిన మహిళల పరిస్థితి, ముఖ్యంగా హిందువులు, సిక్కులు, క్రైస్తవుల పరిస్థిత దయనీయంగా ఉందని మాకు బాగా తెలుసని భారత్ రిప్లై ఇచ్చింది. పాకిస్తాన్ మానవ హక్కుల కమిషన్ డేటా ప్రకారం ఈ మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన వెయ్యి మంది మహిళలు ప్రతి సంవత్సరం అపహరణకు, బలవంతపు మత మార్పిడులకు మరియు బలవంతపు వివాహాలకు గురవుతున్నారని హరీష్ తెలిపారు.

## రెండున్నరేళ్లలో రూ.50వేల కోట్ల పనులు చేస్తాం..
### సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు



**అమరావతి,:** రాబోయే రెండున్నరేళ్లలో రూ.50వేల కోట్ల వరకు పనులు చేస్తామని ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇవాళ కేంద్ర కేబినెట్ అమరావతి రైల్వే లైన్ ఆమోదం తెలిపిన సందర్భంగా సీఎం చంద్రబాబు మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఏపీలో చేపట్టబోయే పలు ప్రాజెక్ట్ ల గురించి వివరించారు. ముఖ్యంగా ఏపీలో చేపట్టబోయే అన్ని ప్రాజెక్టులకు మరో మూడు నెలల్లోనే భూ సేకరణ పూర్తి చేయనున్నట్టు.. ఈ మేరకు అధికారులకు ఉత్వర్వులు కూడా జారీ చేసామని తెలిపారు. రూ.18వేల కోట్లతో చేపడుతున్న బెంగళూరు-కడప-విజయవాడ ఎక్స్ ప్రెస్ కారిడార్ లో కొన్ని సమస్యలున్నాయని తెలిపారు. అయినప్పటికీ వాటిని అధిగమించి.. నిర్ణీత గడువు లోపు పనులను పూర్తి చేస్తామని ప్రకటించారు. 15 రోజుల్లో ఈ ప్రాజెక్ట్ కి పర్యావరణ అనుమతులు సాధిస్తామని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 636 కి.మీ.ల గ్రీన్ ఫీల్డ్ రోడ్లు చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ ప్రెస్ హైవే నిర్మిస్తామని తెలిపారు సీఎం చంద్రబాబు.ు

## ఒడిశాలో తీరం దాటనున్న దానా తుఫాను, భారీ వర్షాల అలర్ట్



**న్యూఢిల్లీ,:** వాయువ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను తీవ్రంగా మారింది. దానా ధాటికి ఒడిశా, పశ్చిమబెంగాల్, జార?ండ్ రాష్ట్రాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఒడిశా, పశ్చిమబెంగాల్ సముద్రంలో అలల ఉధృతి పెరిగింది. తీరాల్లో అలలు భారీ ఎత్తున ఎగిసిపడుతున్నాయి. దీంతో తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజామున తుపాను తీరం దాటవచ్చని భారత వాతావరణ శాఖ తెలిపింది. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో గాలులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రభావిత ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. కాగా, ఒడిశాలోని పూరీ-సాగర్ దీపం మధ్య భితకర్కనికా-ధమ్రా సమీపంలో తుపాను తీరం దాటే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఒడిశా ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలో తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్న తీర ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. బుధవారం సాయంత్రానికి 3 లక్షల మందిని తరలించినట్లు ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ తెలిపారు. మరో ఏడు లక్షల మందిని తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎన్డీఆర్ఎఫ్ సహా విపత్తు నిర్వహణ బృందాలను తుఫాను ప్రభావిత 14 జిల్లాల్లో మోహరించారు. పలు ప్రాంతాల్లో విరిగిపడిన చెట్లను సహాయక బృందాలు తొలగిస్తున్నాయి. అవసరమైన సహాయక చర్యలు చేపడుతున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికే అక్టోబర్ 23 నుంచి 25 వరకు జరగాల్సిన పరీక్షలన్నింటినీ ప్రభుత్వం వాయిదా వేసింది. అక్టోబర్ 27న జరగాల్సిన ఒడిశా సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షను కూడా వాయిదా వేశారు. మరోవైపు, పశ్చిమబెంగాల్‌లోని చాలా ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తుపాను దృష్ట్యా తూర్పు, ఆగ్నేయ రైల్వేలు గురు, శుక్రవారాల్లో పలు రైళ్లను రద్దు చేశాయి. దానా తుఫాను ప్రభావంతో జార?ండ్ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొల్హాన్ ప్రాంతంలో శుక్రవారం ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. కాగా, దానా తుపాను ప్రభావం ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో ఎక్కువగా ఉండనుంది. ఈ తుపాను కారణంగా ఏపీలోని పలు ప్రాంతాల్లోనూ వర్షాలు కురుస్తున్నాయి.

## ఉప ఎన్నికల్లో అక్కడ అభ్యర్థులను నిలబెట్టం : కాంగ్రెస్



ఉత్తరప్రదేశ్‌లో ఉపఎన్నికలు జరుగుతున్న తొమ్మిది అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టబోమని.. అయితే ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతు ఇస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ ఉత్తరప్రదేశ్ చీఫ్ అజయ్ రాయ్‌తో కలిసి ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి అవినాష్ పాండే ఈ వ్యాఖ్యలు చేశారు. సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థులు లేదా ఇతర ఇండియా కూటమి పార్టీల గెలుపునకు పార్టీ కార్యకర్తలు, నాయకులు బేషరతుగా కృషి చేస్తారని హామీ ఇచ్చారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు పార్టీని బలోపేతం చేయడం గురించి కాదని, రాజ్యాంగాన్ని పరిరక్షించడమేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నేత ఆరాధన మిశ్రా, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సమాజ్‌వాదీ పార్టీ నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ నిర్ణయానికి వచ్చినట్లు పాండే తెలిపారు. ఇండియా కూటమి అభ్యర్థులందరూ ఉత్తరప్రదేశ్‌లో జరిగే ఉప ఎన్నికల్లో తమ 'సైకిల్' ఎన్నికల గుర్తుపై పోటీ చేస్తారని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తెలిపిన మరుసటి రోజే కాంగ్రెస్ ఈ ప్రకటన చేసింది. కతేహరి, కర్హల్, మీరాపూర్, ఘజియాబాద్, మజ్హవాన్, సిసమావు, ఖైర్, ఫుల్పూర్, కుందర్కి తొమ్మిది అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 13న ఉప ఎన్నికలు నిర్వహించి, నవంబర్ 23న ఫలితాలు వెల్లడిస్తారు.

## పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించండి



హైదరాబాద్ : రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని.. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి కోరారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను జగదీశ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పత్తి రైతుల సమస్యలపై రిప్రజెంటేషన్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో పత్తి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. పత్తి రైతుల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. వరదలకు గురైన పత్తి రైతులను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని.. ఎక్కడ కూడా వారికి ఒక రూపాయి సాయం చేసినట్లు గానీ.. వారి నష్టాన్ని కూడా అంచనా వేసే ప్రయత్నం కూడా చేయలేదన్నారు. అదే సమయంలో పత్తికి సంబంధించి మన రాష్ట్రం పట్ల కేంద్రం కూడా వివక్ష చూపిస్తుందన్నారు. వాస్తవానికి గుజరాత్ రాష్ట్రం పండించే పత్తి కంటే తెలంగాణ రాష్ట్రం రైతాంగం పండించే పత్తి మంచిదని, నాణ్యమైందని అనేక సందర్భాల్లో (సిసిఐ) కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రశంసించిందిన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. గుజరాత్ రాష్ట్రంలో మాదిరిగా తెలంగాణ రైతాంగానికి రూ. 8257 మద్దతు ధరను ఇప్పించాలని కోరారు. అలాగే తెలంగాణ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న రూ. 475 బోనస్‌ను కూడా ఇప్పించాలని డిమాండ్ చేశారు. వరుసగా అకాల వర్షాలతో పత్తి తడిసిపోయి దెబ్బతిన్నదని.. రావలసిన దిగుబడి కూడా అందలేదని.. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవానికి రాష్ట్ర ప్రభుత్వం అంచనా ప్రకారం ఎకరానికి 10 నుంచి 12 క్వింటాలు వరకు రావాల్సిన పత్తి ఈ ఏడాది అకాల వర్షాలతో నాలుగు క్వింటాలు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతాంగానికి నష్టపరిహారాన్ని కట్టించాలని.. దానిపైన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. అదేవిధంగా ఇప్పటివరకు సిసిఐకి సంబంధించిన కేంద్రాలను ఎక్కడ కూడా ప్రారంభించలేదని.. అక్కడక్కడ ఒకటి రెండు కేంద్రాలు తెరిచినప్పటికీ వచ్చిన పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉందని.. ఆ వంకతో పత్తిని తీసుకోవడానికి నిరాకరిస్తున్నారన్నారు. దీంతో రైతులు తమ పత్తిని దళారులకు క్వింటాను రూ. 5 వేలకు అమ్ముకుని దోపిడీకి గురవుతున్నారన్నారు. రైతులకు ఈసారి పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని.. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. మరోవైపు వడ్ల కొనుగోలుకు సంబంధించి ఇప్పటివరకు విధివిధానాలు కూడా సరిగా నిర్వర్తించలేదని తెలిపారు. ఈ విషయాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో మాట్లాడి తెలంగాణ రైతాంగాన్ని ఆదుకోవాలని గవర్నర్‌కు మెమొరండం అందజేసినట్లు జగదీశ్ రెడ్డి తెలిపారు.

# విద్యా కమిషన్ సిఫార్సులను అమలు చేయాలి!





ప్రాథమిక పాఠశాలలను అనుసంధానం చేస్తూ, పూర్వ ప్రాథమిక విద్యను సార్వత్రికం చేయడం, నాణ్యమైన విద్య ద్వారా పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధి , ఉపాధి నైపుణ్యాలు, అప్రెంటిషిప్‌లతో కూడిన ప్రమాణాలతో ఉన్నత విద్య, ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు ప్రాథమిక నైపుణ్యాలతో బాధ్యత గల ప్రపంచ పౌరులుగా తయారు చేయడం, విద్యకు సంబంధించిన ఇతర అంశాలను పరిశీలించి, ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సూచించే అంశాలతో పాటు, బోధనా పద్ధతులల్లో, అభ్యసనా సామర్థ్యాల మూల్యాంకనలో వస్తున్న మార్పులను, పర్యవేక్షణలో సాంకేతిక అంశాల వాడకంపై ప్రభుత్వానికి సిఫార్సులు, సూచనలు చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ విద్యా కమిషన్‌ను ఏర్పాటు చేసింది. దీనికి విశ్రాంత ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళిని చైర్మన్‌గా నియమించింది. కమిషన్‌లో ఉండాల్సిన ముగ్గురు సభ్యుల నియామకం పూర్తికాకుండానే చైర్మన్ ప్రభుత్వం నిర్దేశించిన అంశాల పరిశీలనకు క్షేత్ర పర్యటనలు చేస్తూ కార్యరంగంలోకి దూకడాన్ని స్వాగతిస్తున్నాం.

### క్షేత్రస్థాయిలో పరిస్థితి..

ఉస్మానియా విశ్వవిద్యాలయాల్లో నెలకొన్న సమస్యలు తీసుకోవాల్సిన చర్యలపై ఇటీవల విద్యా కమిషన్ చైర్మన్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో మౌలిక వసతులు, ఆర్థిక వనరులు, పరిశోధన, నిధుల కొరత, మెస్ బకాయిలు, ఫీజు రీయింబర్స్మెంట్, బోధన, బోధనేతర సిబ్బంది ఖాళీల భర్తీ, నియామకాలపై విస్తృతంగా చర్చించారు. ప్రైవేటు రంగంలో వైద్య విద్య అందించే కళాశాలలు 28 ఉండగా వాటిలో 50% వరకు అధ్యాపకులు లేరు. 66.31% ట్యూటర్ల కొరత ఉంది. ఇక లెక్చర్ హాళ్లు, పరీక్షా కేంద్రాలు సరిపోను లేవనేది, గ్రంథాలయాల్లో పుస్తకాల కొరత క్షేత్రస్థాయిలో వాస్తవాలు. ఇవన్నీ నేషనల్ మెడికల్ కమిషన్ తనిఖీల్లో బయటపడ్డాయి. అట్లే ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కూడా అధ్యాపకుల కొరత ఉంది. అన్ని విశ్వవిద్యాలయాల పరిస్థితి తీసుకోవాల్సిన చర్యలు ఇంచుమించు ఇవే ఉన్నాయి.

### నాణ్యమైన విద్య అప్పుడే సాధ్యం!

పాఠశాల విద్యకు సంబంధించిన సమస్యల్లో ఖాళీ పోస్టుల భర్తీ, మౌలిక వసతుల కల్పనే ప్రధానం కానున్నది. పాఠశాల విద్యను 5ం3ం3ం4 పద్ధతిలో వ్యవస్థీకరించి, పాఠ్యప్రణాళికలను, పాఠశాల విద్యా వ్యవస్థను ధ్వంసం చేసే నూతన జాతీయ విద్యా విధానం మీద రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన సూచనలు చేయాలి. ఏ విద్యా సంస్థ అయినా సరే పాఠశాల, కళాశాల, విశ్వవిద్యాలయం, ఇంజనీరింగ్, వైద్య కళాశాలలు గాని వాటిలో మౌలిక వసతుల కల్పన, బోధనా సిబ్బంది నియామకాలు ఏటా జరగకుండా విద్యాసంస్థలను నాణ్యమైన విద్యను అందించే విజ్ఞాన కేంద్రాలుగా రూపొందవు. ప్రైవేటు విద్యాసంస్థలు కూడా నిర్దేశించిన నిబంధనల ప్రకారం బోధన జరిగేలా, సౌకర్యాల కల్పన జరిగేలా ప్రభుత్వ నియంత్రణ ఉండాల్సిన అవసరం ఉంది. అందుకని ఆచరణాత్మక సూచనలను విద్యా కమిషన్ చేయాలి.

### జీడీపీలో విద్య కోటా చాలా తక్కువ!

దేశీయంగా విద్యకు జీడీపీలో ఆరు శాతం నిధులను కేటాయించాలని కొఠారి కమిషన్, జాతీయ విద్యా విధానం సిఫార్సు చేశాయి. కానీ వ్యయం 3.5% లోపే ఉంటుంది. అందులోనూ భవనాల నిర్మాణం వంటి వాటికి అధికంగా ఖర్చు చేస్తూ, విద్యా పరిశోధన ఉపాధ్యాయ శిక్షణ తదితర కీలక అంశాలను విస్మరిస్తున్నారు. కొఠారి కమిషన్ సిఫార్సుల మేరకు బడ్జెట్లో 30% నిధులను విద్యాశాఖకు కేటాయించాలి. కానీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్లో 7.31% నిధులు మాత్రమే కేటాయిస్తే, విద్యా సంస్థల అవసరాలు తీర్చలేని పరిస్థితి ఉంది. విద్యా కమిషన్ నిధులు పెంచడానికి ఆచరణాత్మక సిఫార్సులు చేసినప్పటికీ, ప్రభుత్వం ప్రాధాన్యతతో నిధులు కేటాయిస్తేనే విద్యా కమిషన్ సూచనలకు సార్థకత కలుగుతుంది. విద్యా కమిషన్ నియామకం ఆరంభ శూరత్వం కాకూడదు.

### ఉపాధితో ముడిపడిన విద్య ఆవశ్యం!

రాష్ట్ర జనాభాలో 60 శాతం 35 ఏళ్ల లోపు వయసు వారే! ఆ యువశక్తిని సద్వినియోగం చేసుకునేలా, అన్ని రంగాల్లో తెలంగాణ సమాజం ముందంజ వేసేలా చర్యలు తీసుకోవాలి. ఆరోగ్య పరిరక్షణ, సెమీకండక్టర్ల తయారీ, హరిత ఇంధనాలు, వ్యర్థాల నిర్వహణ, వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికల వినియోగం తదితర రంగాల్లో నిపుణుల కొరత ఉన్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. కృత్రిమ మేధ, రోబోటిక్స్, వర్చువల్ రియాలిటీ, డేటా సైన్స్‌తో పాటు ఆరోగ్య బీమా, చిల్లర విపణి, నిర్మాణ రంగాల్లోనూ భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు భారీగా ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. వీటిని అందిపుచ్చుకునేలా మన యువతను తీర్చిదిద్దుకోవడానికి తగిన విధంగా కమిషన్ సిఫార్సులు చేయాలి.

### నైపుణ్యాల వృద్ధి కీలకం

ప్రపంచీకరణ యుగంలో ఒక స్పష్టమైన దార్శనికత, అందుకు అవసరమైన కార్యాచరణ లేకుండా విద్యావ్యవస్థను తీర్చిదిద్దడం సాధ్యం కాదు. కాబట్టి విశ్వవిద్యాలయాలను మన సామాజిక అవసరాలకు అనుగుణంగా కోర్సులను రూపొందించేలా, విద్యార్థులకు నైపుణ్యాలు అలవర్చేలా , పాఠ్య ప్రణాళికలను తయారు చేయడంతో పాటు అందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించా లి. ఆర్థిక వనరులతో సంబంధం ఉన్న అంశాలపై చైర్మన్ ప్రభుత్వానికి సూచనలు చేయగలరే కానీ విధాన నిర్ణయం తీసుకోవాల్సింది అంతిమంగా ప్రభుత్వమే! ప్రధానంగా విద్యాశాఖ నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవాలి. విద్యా కమిషన్ చేయబోయే సిఫార్సులకు చట్టబద్ధత వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం ద్వారా మాత్రమే మన విద్యారంగాన్ని మేలిమి విద్య అందించే విజ్ఞాన కేంద్రాలుగా మార్చగలుగుతాం.

# ఆకలి సుడిగుండంలో పేదలు..



2024వ సంవత్సరానికి ప్రకటించిన ఆకలి సూచి లో 127 దేశాల్లో 105వ స్థానంలో భారత్ నిలవడానికి కారణమేమిటి? కన్‌సర్న్ వరల్డ్ వైడ్, వెల్త్ హంగర్ లైఫ్ సంస్థలు సంయుక్తంగా జీహెచ్‌పీ వివరాలను ఏటా ప్రచురిస్తున్నాయి. మన పొరుగునున్న నేపాల్, శ్రీలంక, మయ న్మార్, పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ కంటే కూడా ఇండి యా వెనుకబడి వుండటం ఆశ్చర్యాన్ని కొలుపుతుంది. ప్రస్తుత నివేదికలో భారత్ స్కోర్ 27.3 మాత్రమే వుంది. 2016లో 29.3 శాతం ఉంది. అంటే సుమారు ఈ 8 సంవత్సరాలలో 2 శాత మే భారత్ ర్యాంక్ పెరిగింది. నిజానికి మన పాలకులు ఏ రాజ్యాలయితే పేదరికంలో కూరుకుపోయాయని చెపుతున్నారో ఆ చిన్న రాజ్యాలు మనకంటే ముందునుండడం బాధాకరమైన విషయం. భారతదేశాన్ని అత్యున్నతమైన దిశగా మనం చూడాలంటే దేశంలో కుల మత బేధాలు లేకుండా భూమి పంపకంలో, పరిశ్రమల్లో, విద్యా వ్యవస్థల్లో దళిత బహుజనులకు సమానమైన వాటా కావాల్సి ఉంది. 2002 జూలై 18న ప్రతిపక్షాల చొరవతో ఉమ్మడి ఏపీ అసెంబ్లీలో చర్చ జరిగింది. నాటి రెవెన్యూ మంత్రి అశోక్ గజపతిరాజు జవాబుగా, 2002 ఏప్రిల్ 1వ తేదీ వరకు 24,43,170 మందికి 43,11,000 ఎకరాలకు పైగా ప్రభుత్వ మిగులు భూములు, 5.22,351 మంది లబ్దిదారులకు 5,78,728 ఎకరాల సీలింగ్ ల్యాండును పంపిణీ చేసామని, ఇంకా 32,629 ఎకరాల భూమిని పంపిణీ చేయాల్సి ఉన్నదని నమ్మబలికారు. రాష్ట్రంలో అనేక మంది పేద ప్రజలు వ్యవసాయ భూమి లేక అల్లాడుతుండగా, 10 శాతం మంది భూస్వాముల ఆధీనంలో 70 శాతం భూములున్నాయని బీజేపీ సభ్యుడు డా.కె.లక్ష్మణ్ ఆరోపించారు.

తెలంగాణాలో వేలాది ఎకరాల భూమి ఆక్రమణలకు గురై, బీడుగా మారిందని మిగులు భూములను కొనుగోలు చేసేందుకు ఎస్.టి., ఎస్.సి, బి.సి, కార్పొరేషన్లు నుంచి నిధులు తీసుకోవచ్చుని, ఆ కార్పొరేషన్లకు కేంద్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక గ్రాంటులనిస్తుందని ఆయన సూచించారు. కాంగ్రెస్ పాలనలో ఉన్నప్పుడు డా.కె.లక్ష్మణ్ ఈ ఆరోపణ చేశారు. ఇప్పుడు బీజేపీ పాలన వచ్చిన తరువాత బీజేపీ కార్పొరేట్ వ్యవస్థనే నడుపుతోంది కానీ దళితులకు భూమి పంచటం లేదు. ముఖ్యంగా దళిత ద్వేషం పెరిగింది. ముఖ్యంగా దళితులకు పంచాయితీ విధుల్లో ఏ విధమైన కేటాయింపులు లేవు. వారికి కనీసం స్మశాన భూములు కూడా లేవు. శుభ్రమైన నీరు లేదు. మురుగు కాలువల నిర్మాణం లేదు. గ్రంథాలయాలు లేవు. అంతే కాకుండా స్త్రీలకు మరుగు దొడ్ల వసతి లేదు.

### దళితుల లక్షలాది ఎకరాలు కబ్జా!

ప్రపంచ సామాజిక, ఆర్థిక శాస్త్రవేత్తలంతా తెలుగు రాష్ట్రాల్లో కమ్మ, రెడ్డి, రాజు, క్షత్రియ కులాల్లోని దురాక్రమణ చూసి విస్తుబోతున్నారు. దళితులకు బహుజనులకు భూములు పంచకపోగా వారి భూములను ఆక్రమిస్తున్న ధోరణి సమాజం గుండెలకు గాయం చేస్తుంది. దళితుల ఎసైన్డ్ భూములను ఆక్రమించి క్షత్రీయులు, కమ్మవారు, ఇంజనీరింగ్ కాలేజీలు కట్టుకున్నారు. దళితులను దూరంగా నెట్టివేసి అందులో ఫ్యూన్ పని కూడా వారికి ఇవ్వకుండా సొంత కులాలతో నింపుకున్నారు. దళితులకు బ్రిటీష్ వారు ఇచ్చిన ఎసైన్డ్ భూములపై సీబీఐ విచారణ గాని మనం వేయగలిగితే కొన్ని లక్షల ఎకరాలు తిరిగి వారికి చెందుతాయి. పైగా రిజర్వేషన్ ఫలితాలను పొందుతున్న దళితులూ, బీసీలూ తమ గ్రామాల వైపు తొంగి చూడటం లేదు. వారు పట్టణాలను ఆశ్రయిస్తున్నారు. ఇలాంటి వారు అగ్రకుల సంస్కృతిలోకి కొట్టుకుపోతున్నారు. దళితులకు భూముల్లో, పరిశ్రమల్లో, విద్యలో అన్ని ఉత్పత్తి రంగాల్లో సరైన వాటా కల్పించినట్లయితే భారతదేశంలో ఆకలి వుండదని అంబేద్కర్ చెప్పాడు. కానీ రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన వారు కుల, మత, వివక్షతో జీవిస్తూ, నటిస్తూ రాజ్యాంగాన్నే ఛాలెంజ్ చేస్తున్నా రు. దీనివల్ల దేశంలో ఆకలి, అవిద్యను పెంచటమే తప్ప అభివృద్ధి ఏమి ఉండదు. ముఖ్యంగా పాలిచ్చే తల్లికి పాలివ్వగలిగిన శక్తి లేదు. ఆమె ఒక గ్లాస్ పాలు తాగే పరిస్థితులు లేవు. ఆమె నాటు వేసినా ఆమెకు ఒక సెంటు భూమి లేదు. మగ్గం మీద నేత నేసే స్త్రీకి సరైన వస్త్రం లేదు. చేపలు పట్టే వారికి చేపలు లేవు. పిల్లల్ని చదివించుకోలేక పోతున్నారు. దళిత వర్గాల్లో బాలికల పరిస్థితి దారుణంగా వుంది.

### ముందుగా ఊడేది స్త్రీల ఉద్యోగాలే..!

2001 లెక్కల ప్రకారం పురుషులలో అక్షరాస్యత 75.26% వుండగా స్త్రీలలో 53.67% వుంది. గ్రామీణ స్త్రీల అక్షరాస్యత మరీ హీనంగా 13.7% వుంది. దాదాపు ఇండియాలోని 45 జిల్లాలలో మహిళా అక్షరాస్యత 30 శాతం కంటే తక్కువగా వుంది. ఇంచుమించు భారతదేశంలోని 15 రాష్ట్రాల లో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్‌లో దళిత స్త్రీల అక్షరాస్యత 5% కంటే తక్కువగా ఉంది. పాఠశాలలకు వెళ్లే బాలుర సంఖ్య కంటే బాలికల సంఖ్య చాలా తక్కువ. బడిలో నమోదుకాని పిల్లల సంఖ్యల్లో ముప్పాతిక వంతు అమ్మాయిలే. బడి మానివేసే పిల్లలలో కూడా బాలికల సంఖ్యే ఎక్కువ. ప్రాథమిక స్థాయిలో గాని, మాధ్యమిక స్థాయి గాని, ఉన్నత పాఠశాల స్థాయిలో గాని బడిమానేసే అమ్మాయిల సంఖ్యే ఎక్కువ. సమాజంలోని కార్మిక బలగంలో పావువంతు మహిళలే ఉన్నారు. కాని వారికి పురుషుల కిచ్చే వేతనంలో 60 శాతం మాత్రమే ఇస్తున్నారు. అధిక శ్రమ, తక్కువ జీతం ఇచ్చే పనులలో స్త్రీలు ఎక్కువ సంఖ్యలో కిక్కిరిసి వున్నారు. 94 శాతం స్త్రీలు అసంఘటిత రంగంలోనే పనిచేస్తున్నారు. అందులో 81.4 శాతం వ్యవసాయరంగంలో, 12.6 ఇతర రంగాల్లో ఉన్నారు. అదే సంఘటిత రంగంలో అతి తక్కువ, ఏదైనా ఆర్థిక సంక్షోభం కలిగినప్పుడు అందరికంటే ముందు ఉద్యోగాలూడేవి స్త్రీలవే.

### ఆకలి భారత్ వద్దు..!

ప్రజలు ఆకలితో మరణించటం భారతదేశానికి మంచిది కాదు. పాలక వర్గం భూస్వాములకు, పెట్టుబడిదారులకు కొమ్ముకాయడం మానేసి ఏ ప్రజలు అయితే నీకు ఓటు వేశారో ఆ ప్రజలందరికి ఉత్పత్తి రంగంలో భాగస్వామ్యం కల్పించి స్వతంత్రంగా, స్వేచ్ఛగా తమ భూ వనరులలో తామే పనిచేసుకుని ఫలసాయం పొంది తమ పిల్లల్ని వెట్టిలోకి పంపకుం డా చదివించుకుని సుఖ సంతోషాలతో జీవించే పరిస్థితులు కల్పించాలి. పాలకవర్గం అందరికీ సమభావనా చైతన్యాన్ని, భూమి ఉపాధి ఉన్న రోజున స్వాతంత్ర్య ఫలితాలు అందరికీ అందడమే కాకుండా మన ఉత్పత్తి రంగం విస్తరిల్లి ప్రపంచ దేశాల్లో తల ఎత్తుకుని భారతీయుడు నిలబడే దిశగా మనం గమించాలని ఆనాడే ఆకలి భారతంగా కాక, ఆర్థిక సంపదతో అభ్యుదయ భారతంగా వెలుగొందుతుందని ఆశిద్దాం... అందుకు ప్రారంభ సూచకంగా తక్షణమే దళితులకు భూ పంపిణీ జరగాల్సి ఉంది...ఆ దిశగా నడుద్దాం.

# గురివిందలు



సర్కార్ పెద్ద కితాబులివ్వాల్సిన పనులేవీ చేయకపోయినా మాటమీద నిలబడని బీజేపీ, కాంగ్రెస్ హామీల అమలు గురించి మాట్లాడటం విడ్డూరమే మరి. పైగా కొన్నిచోట్ల చోటు చేసుకున్న ఘటనల ఆధారంగా మత ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకు చూడటం ఆ పార్టీ నేతల అవకాశవాదానికి పరాకాష్ట. కొద్దిరోజుల క్రితం కేంద్రమంత్రి బండి సంజరు గ్రూప్-1 అభ్యర్థులకు మద్దతు ప్రకటించి, నానా యాగీ చేశారు. వారిపట్ల రేవంత్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఆయన తూర్పారబట్టటమేగాక, ఆ పరీక్షను వాయిదా వేసి తీరాల్సిందేనని పట్టుబట్టారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టు దాకా వెళ్లింది కాబట్టి, దానిపై ఎవరూ మాట్లాడకూడదు. కానీ 2014 ఎన్నికల్లో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలిస్తామంటూ గద్దెనెక్కిన ప్రధాని మోడీ ఇప్పటి వరకూ 22 కోట్ల ఉద్యోగాలివ్వాలి కదా? పదకొండేండ్ల ఏలుబడిలో కొత్త ఉద్యోగాల సంగతి తర్వాత, ఉన్న కొలువులను ఊడబెరుకుతున్నది ఎవరు? రైల్వేలో 25 వేలకు పైగా ఖాళీలుంటే వాటిని భర్తీ చేయకుండా వదిలేస్తున్నది ఎవరు? పైగా స్కేల్ 1 నుంచి 7 వరకు (నాన్ గెజిటెడ్ పోస్టులు) ఉన్న విశ్రాంత ఉద్యోగులతో వాటిని భర్తీ చేస్తున్నారు తప్పితే చదువుకున్న యువతీ యువకులక ఉద్యోగాలిస్తున్నారా? చివరకు సైన్యంలో 'అగ్నివీరుల' పేరిట కాంట్రాక్టు వ్యవస్థను తీసుకొచ్చింది ఇదే బీజేపీ కాదా? ఐదేండ్ల కాంట్రాక్టు పేరుతో ఆ అగ్నివీరులను వాడుకునేది, కనీసం చనిపోతే అధికారిక అంత్యక్రియలకు కూడా నోచుకోకుండా చేస్తున్నది మోడీ సర్కారే కదా? వీటన్నింటికీ బండి సంజరు సమాధానమేంటి? ఇదే సమయంలో తెలంగాణలో జీవో 29లోని తప్పొప్పుల గురించి ఆయన ప్రస్తావించటం ఒక ఎత్తయితే, ఇక్కడ రిజర్వేషన్లను రద్దు చేసేందుకు రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తోందంటూ వితండ వాదన చేయటం మరో ఎత్తు. దేశంలోని ఏ ఒక్క రాష్ట్ర ప్రభుత్వానికి రిజర్వేషన్లను ఎత్తేసే అధికారం లేదనే విషయం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అయిన బండి సంజరుకు తెలియదా? అంటే కచ్చితంగా తెలుసు. కానీ ఉద్దేశపూర్వకంగానే గ్రూప్ అభ్యర్థులను ఆయన తప్పుదోవపట్టిస్తున్నారు. ఇది మరింత దుర్మార్గం. ఇక గుజరాత్లో సబర్మతి రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును చేపట్టిన బీజేపీ, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్రెడ్డి ఇక్కడ మాత్రం మూసీనది ప్రక్షాళన, దాని పునరుజ్జీవాన్ని వ్యతిరేకిస్తుండటం హాస్యాస్పదం. పైగా కేంద్ర ప్రభుత్వ పెద్దలే ధర్నాకు పూనుకుంటామంటూ ప్రకటించటం విడ్డూరం. మూసీ బాధితులు, నిర్వాసితుల పక్షాన నిలబడాలన్న చిత్తశుద్ధి నిజంగా ఉంటే, కేంద్రం వారి చేతిలోనే ఉంది కాబట్టి, అక్కడినుంచి చాలినన్ని నిధులిప్పించటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి అండగా నిలబడాలి. తెలంగాణలో బాధ్యతగల ప్రతిపక్షంగా బీజేపీ రేవంత్ సర్కారుకు నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఇవ్వటాన్ని ఎవ్వరూ తప్పుబట్టరు. కానీ అందుకు భిన్నంగా కాషాయ పార్టీ వ్యవహారిం చటం ప్రమాదకరం. ఇక మోడీ ఏలుబడిలో వివిధ రాష్ట్రాల్లో కొనసాగిన మత కల్లోలాలు, ఉద్రిక్తతలు, మైనారిటీలు, దళితులపై దాడులు దేశ ప్రజానీకం మొత్తానికి ఎరుకే. వాటిని మరిచి, ఇప్పుడు ఈటల రాజేందర్ 'ఒక మతానికి చెందిన ఆత్మగౌరవం దెబ్బతిన్నది, సంస్కృతి, సంప్రదాయాలను మంటగలుపుతున్నారంటూ' వ్యాఖ్యానిం చటం దేనికి సంకేతం? తద్వారా ఆయన తెలంగాణ సమాజానికి ఏం సందేశం ఇవ్వదలిచారు? బీజేపీకి చెందిన ఈ ముగ్గురు అగ్రనేతలు, వారు చేసిన ప్రసంగాలు, వ్యాఖ్యలనుబట్టి వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బలపడేందుకు కమలదళం ఇప్పటి నుంచే సన్నాహాలు మొదలుపెట్టిందని విదితమవుతున్నది. ఎనిమిది మంది ఎమ్మెల్యేలు, మరో ఎనిమిది మంది ఎంపీలు గెలిచిన ఆ పార్టీ వచ్చేసారి ఎలక్షన్ల కోసం 'ఏమైనా చేస్తాం, ఎంతకైనా తెగిస్తాం' అనే రీతిలో వ్యవహరిస్తోంది. ఆ వ్యూహంలో భాగంగానే రెచ్చగొట్టుడే లక్ష్యంగా, ఉద్రిక్తతలు రేపటమే ఉద్దేశంగా దాని కార్యక్రమాలుండటం ఆందోళనకరం, అభ్యంతరకరం. ఇది మత సామరస్యానికి ప్రతీకగా ఉన్న తెలంగాణకు, హైదరాబాద్కు ఎంతమాత్రమూ క్షేమదాయకం కాదు. అందువల్ల 'గురివింద తన నలుపెరగదన్నట్టు' తామిచ్చిన హామీలు, వాగ్దానాల గురించి నోరు మెదపకుండా, ప్రజల దృష్టిని వాటిపై నుంచి మరల్చేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ పరివారం ఆటల్ని సాగనివ్వొద్దు. అందుకే సాయుధ పోరాట వారసులైన తెలంగాణ పౌరులారా.. తస్మాత్ జాగ్రత్త

చెప్పేవాడికి వినేవాడు లోకువ..బహుశా ఈ సామెత బీజేపీ రాష్ట్ర నేతలకు బాగా నప్పినట్టుంది. తెలంగాణ ప్రజానీకం తామేం చెప్పినా వింటారు..'ఊ' కొడతారనే ధోరణితో వారు వ్యవహరిస్తున్నారు.ఇటీవల కాలంలో రాష్ట్రంలో చోటుచేసుకున్న పలు ఘటనలు, వాటికి సంబంధించి కేంద్ర మంత్రులు గంగవరపు కిషన్రెడ్డి, బండి సంజరుకుమార్, ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు ఇదే విషయాన్ని రుజువు చేస్తున్నాయి. కేంద్రంలో గత పదకొండేండ్ల నుంచి కుర్చీ మీద కూర్చున్న పార్టీ బీజేపీ.అది 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, ముఖ్యంగా ఉద్యోగం, ఉపాధి అవకాశాలు, విదేశాల్లోని నల్లధనాన్ని వెనక్కి తెస్తాం, ప్రతీ ఒక్క భారతీయుడి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తామని చెప్పటమనే అంశాల్లో ఒక్కటంటే ఒక్కటీ నెరవేర్చలేదు. ఇప్పుడు ఈ వాస్తవాలను పక్కనబెట్టి తగుదునమ్మా అంటూ కిషన్రెడ్డి, సంజరు, రాజేందర్లు రాష్ట్ర ప్రభుత్వం మీద దుమ్మెత్తి పోస్తున్నారు. వాస్తవానికి అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి రేవంత్